RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 76 ISSUE NO : 76 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | ఆదివారం, సెప్టెంబర్,7,2025 Sunday, September,7, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



### ఆపరేషన్ సిందూర్ మూడ్రోజుల్లో

## ముగియలేదు

**ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ఆసక్తిక వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ,: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టడం, ముగించడంపై ఆర్మీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్ అందరూ అనుకున్నట్లు- మూడు రోజుల్లోనే ముగిసిపోలేదని, చాలా రోజులు కొనసాగిందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. దిల్లీలో 'ఆపరేషన్ సిందూర్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియాస్ డీప్ స్ట్రైక్స్ ఇన్‌సైడ్ పాకిస్థాన్' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ద్వివేది మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పాకిస్థాన్‌తో మే 10న యుద్ధం ముగిసిందని మీరు అనుకుంటున్నారు. కానీ కాదు. అనేక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండటంతో.. అది చాలా రోజులు కొనసాగింది. ఆ విషయాలన్నీ ఇక్కడ వెల్లడించలేను' అని పేర్కొన్నారు.



# పులకించిన భక్తజనం

- శోభాయమానంగా గణేశ్ నిమజ్జనోత్సవం
- ట్యాంక్ బండ్ పరిసరాల్లో పండగశోభ
- మధ్యాహ్నానికి బడా గణేశ్ నిమజ్జన పూర్తి

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** వినాయ నిమజ్జన ఘట్టం కన్నుల పండువగా సాగింది. కేరింతలు, డ్యాన్సులు, భక్తి పారవశ్యం మధ్య చిందులేస్తూ సాగరతీరానికి సాగినయాత్ర కనువిందు చేసింది. ఉదయం మొదలైన శోభాయాత్ర రాత్రి వరకు కొనసాగింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్టీఆర్ మార్గ్‌లోని బాహుబలి క్రేన్ పాయింట్ 4 వద్ద నిమజ్జనోత్సవాన్ని చేపట్టారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల జయజయధ్వానాల మధ్య మహాగణపతికి ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు వినాయకుడికి ఉత్సవ సమితి నిర్వాహకులు తుది పూజలు నిర్వహించారు. ఇక ఈ ఉదయం 7 గంటలకు బడా గణేశ్ శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది. రాజ్‌దూత్ సర్కిల్, టెలిఫోన్ భవన్, తెలుగుతల్లి ఫ్లైఓవర్ మీదుగా వినాయకుడు ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో శోభాయాత్ర మార్గంతోపాటు- ఎన్టీఆర్ మార్గ్‌లో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు.

ఖైరతాబాద్ మహా గణపతికి నభూతో నభవిష్యతి అనేలా కనివినీ ఎరుగని రీతిలో భక్తజనం ఘనంగా వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద ఏర్పాటు-చేసిన బాహుబలి క్రేన్ పాయింట్ 4 దగ్గర బడా గణపతి నిమజ్జనం అనుకున్న సమయానికే ప్రశాంతంగా ముగిసింది.



### ట్రంప్ సానుకూల వైఖరి

## అభినందనీయం

## ప్రధాని మోదీ

ఢిల్లీ,:రష్యా నుంచి తక్కువ ధరకు చమురు కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్‌తో యుద్ధానికి సహకరిస్తోందంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు తీవ్ర ఆగ్రహంతో ఉన్న విషయం తెలిసిందే. ఇందుకు గానూ భారత్‌పై భారీ సుంకాలు విధించారు. ట్రంప్ టారిఫ్స్‌తో ఇరు దేశాల మధ్య విభేదాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. న్యూ ఢిల్లీపై విమర్శలు చేస్తూ వస్తున్న ట్రంప్.. తాజాగా స్వరం మార్చారు. భారత్-అమెరికా మధ్య ప్రత్యేక బంధం ఉందని, ప్రధాని మోదీ తో స్నేహంగా ఉంటానని పేర్కొన్నారు.



### హనీమూన్ హత్య కేసు..

## 790 పేజీల ఛార్జ్‌షీట్

ఢిల్లీ,: హనీమూన్‌కు తీసుకెళ్లి భర్తను చంపించిన కేసు ఇటీవల దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సష్టించిన సంగతి తెలిసిందే. రాజా రఘువంశీ హత్య కేసులో మేఘాలయ పోలీసుల ప్రత్యేక దర్యాప్తు బందం (సిట్) 790 పేజీల ఛార్జిషీట్‌ను సోహ్రా సబ్-డివిజన్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టులో సమర్పించింది. ఈ మేరకు మేఘాలయ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.



- కాళేశ్వరంతో కమిషన్లు లాగారు
- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసారు
- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు

### కమిషన్లు రావనే పేదలకు

## ఇళ్లు కట్టలేదు

**వనపర్తి, తెలంగాణ దిశ :** కల్వకుంట్ల కుటుంబం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలనవ్యాఖ్యలు చేశారు. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని కాళేశ్రం కట్టారని అన్నారు.కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో 8 లక్షల19 వేల కోట్ల రూపాయల అప్పుల భారం ప్రజలపై మోపిందని ఆక్షేపిం చారు. వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండలం మంగంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



### ప్రజల్లో కాంగ్రెస్ పట్ల

## పూర్తి వ్యతిరేకత

**- మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**

నిజామాబాద్, తెలంగాణ దిశ: యూరియా సంక్షోభంపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు దారితీస్తోందని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. పంటల కొనుగోళ్లకు, ఆ తర్వాత వాటికి ఇవ్వాల్సిన బోనస్‌ను ఎగగొట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే యూరియా సరఫరా చేయడం లేదని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగం, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత దుర్మార్గమైన ఆలోచన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 21 నెలల్లోనే ప్రజల నుంచి సంపూర్ణ వ్యతిరేకతను మూటగట్టుకుందని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. హామీల వైఫల్యం, నమ్మకద్రోహం ఒక కారణం అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల తీరు, వ్యవహార శైలి మరో ప్రధాన కారణమని పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పరిపాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిక్షణం కెసిఆర్ పేరు తలుచుకుంటూ అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు.



### సిద్దిపేట జిల్లా ఉత్తమ విద్యాధికారిగా సత్యనారాయణ రెడ్డి

రాయపోల్, తెలంగాణ దిశ : సిద్దిపేట జిల్లా ఉత్తమ విద్యాధికారిగా రాయపోల్ మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి ఎంపికయ్యారు. ప్రస్తుతం రాయపోల్ మండలంలోని రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా కొనసాగుతూనే రాయపోల్ మండల విద్యాధికారిగా పూర్థి స్థాయి బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం సిద్దిపేటలో జరిగిన జిల్లా స్థాయి వేడుకల్లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ఉత్తమ ఎంఈవో అవార్డుతో నాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. జిల్లా స్థాయిలో అవార్డు రావడం అనందంగా ఉందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేస్తానని తెలిపారు. అలాగే మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ముగ్గురు పి వెంకటేశం, అబ్దుల్లా, ఎస్.నర్సింహలకు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్నారు.



### మళ్లీ చాపకింద నీరులా మైక్రో

## ఫైనాన్సులు

- అధిక వడ్డీలతో పడగ విప్పుతూ పేదలపై బుస కొడుతున్నాయి
- ఏజెన్సీ ప్రాంత గ్రామాల పై గురిపెట్టిన మైక్రో ఫైనాన్స్ సంస్థలు

**ఖమ్మం, తెలంగాణ దిశ :** పినపాకని యోజక వర్గం పారిశ్రామికంగా అభి వృద్ధి చెందుతున్న ప్రాంతం ఇక్కడ పలు పరిశ్రమలు, సింగరేణి సంస్థలు న్నాయి.వేలాది మంది పేదలు అయా పరిశ్రమలలోకి పనులకు వెళ్తుంటా రు. పేద, దిగువమధ్య తరగతి, ఆదివాసి జనాభా గణనీయంగాఉన్న ఏజెన్సీ ప్రాంత గ్రామాల పై మైక్రో ఫైనాన్స్ సంస్థలు గురి పెట్టాయి. పదే ళ్ల క్రితం పేద కుటుంబాలను చిన్నా భిన్నం చేసిన సంస్థలు ఇటీవల కాలం లో తిరిగి మళ్లీ చాపకింద నీరులా తమ వ్యాపార కార్యక్రమాల నుమొద లు పెట్టాయి. దీంతో గ్రా మాల్లో మళ్లీ మైక్రో ఫైనాన్స్ (సూక్ష్మ వడ్డీ వ్యాపారం) పడగ విప్పుతూ అధిక వడ్డీలతో పేదలపై బుస కొడుతున్నా యి. అమాయక పేద ప్రజల అవస రాలే అసరాగా అధిక వడ్డీలకు రుణా లిచ్చి వారి నడ్డి విరుస్తున్నాయి. పోట పోటీగాపాగా.. అడ్డగోలు వసూళ్లు చేస్తున్నారు. స్పందన, కీర్తన, అన్నపూర్ణ, బంధన్, ముథూట్, బజాజ్, పిన్ కేర్, ఐఐ ఎఫ్ఎల్ ఇలా పేర్లు వేరైనా మైక్రో ఫైనాన్స్ వ్యాపారమే వారి లక్ష్యం. పదుల సంఖ్యలో గ్రామా లలో కార్యాలయాలను ఏర్పాటు చేసుకొని పాగా వేశాయి. అవి రూ.8 వేల నుంచి రూ.50 వేల వరకు మహిళలకు రుణాలు ఇస్తున్నాయి. పేద, మధ్య తరగతి జనాలే టార్గెట్ గా చేసి, ఐదు నుంచి పది మంది.

సభ్యులతో గ్రూపులు ఏర్పాటు చేసి ఎలాంటి షూరిటీ లేకుండానే ఆధార్, పాన్ కార్డుల తోనే లోన్లు ఇస్తూనే దగాకు తెరలేపుతున్నాయి. ఒక సభ్యురాలికి రూ.50 వేలు అప్పు ఇచ్చే సమయం లోనే ప్రాసెసింగ్ ఫీజు, డాక్యుమెంటే షన్, ఇన్సూరెన్స్ పేర్లు చెప్పి రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు కోత పెడుతున్నాయి. అవసరాన్ని బట్టి వందకు రూ.3 నుంచి రూ.5 చొప్పున వడ్డీవసూలు చేస్తున్నాయి. కిస్తీ లేటైతే రోజుకు రూ. వంద చొప్పున ఫైన్ వసూలు చేస్తున్నాయి. దీంతో పేదలు వాటిని ఆశ్రయించి అధిక వడ్డీలకు బలవుతున్నారు. కొన్ని మైక్రో ఫైనాన్స్ సంస్థలు మాయక మహిళలకు రుణాలు ఇచ్చి వారి నుంచి వాయిదాల రూపంలో వడ్డీ డబ్బులను అధికంగా వసూలు చేస్తున్నాయి. ఒకటి, రెండు రోజులు వడ్డీ చెల్లింపులు అలస్యమైతే పెద్ద మొత్తం లో జరిమానాలు విధిస్తూ వారి నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నాయి. అధిక వడ్డీపై మహిళలు ప్రశ్నిస్తే సంస్థల ప్రతి నిధులు దురుసుగా ప్రవర్తిస్తు, మహిళలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు ఉ న్నాయి.

# లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320హెచ్ ఆధ్వర్యంలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు





**హైదరాబాద్, సెప్టెంబర్ 06, (తెలంగాణ దిశ)** :లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320హెచ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ గంపా నాగేశ్వరరావు నాయకత్వంలో టీచర్స్ హానరింగ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమంలో సుమారు వంద మందికి పైగా ప్రముఖ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సమాజ భవిష్యత్తు రూపకల్పనలో వారి విశిష్ట సేవలను కొనియాడారు. లయన్స్ సభ్యులు అందరూ కలిసి 2025%-%26 లయన్స్ సంవత్సరానికి ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ (ఎఫ్ విడీజీ), సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ (ఎస్ విడీజీ) ఎన్నికైన కొత్త నాయకులను అభినందించారు. ఈ సంవత్సరం ఏప్రిల్ ఐదున లయన్ అశోక్ కుమార్ స్వైన్, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా 90 శాతం ఓట్ల మెజారిటీతో ఎన్నికయ్యారు. అనంతరం లయన్స్ ఇంటర్నేషనల్ నిర్ణయం ప్రకారం ఆయనను ఏకగ్రీవంగా ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా ప్రమోట్ చేశారు. గత ఇరువై సంవత్సరాలుగా లయనిజం పట్ల ఆయన కృషి, సమాజ సేవా భావం సభ్యులందరి, డిస్ట్రిక్ట్ నాయకుల, మల్టీపుల్ నాయకుల ప్రశంసలు పొందారు. ఫౌండర్, చార్టెడ్ గవర్నర్ లయన్ ఎన్. మనోహర్ రెడ్డి దూరదృష్టి వల్ల డిస్ట్రిక్ట్ 320 హెచ్ బలమైన పునాదులు పడ్డాయని అభిప్రాయపడ్డారు. కట్టుదిట్టమైన కృషి వల్ల అభివృద్ధి సాధ్యమైందన్నారు. ప్రేరణాత్మక నాయకత్వం, అపారమైన నిబద్ధత ప్రస్తుత నాయకులను, లయన్ అశోక్ కుమార్ స్వైన్ (ఎఫ్ విడీజీ) లయన్ డి. లింగారెడ్డి (ఎస్ విడీజీ)లను సైతం ప్రోత్సహిస్తుందన్నారు. చార్టెడ్ గవర్నర్ లయన్ ఎన్. మనోహర్ రెడ్డి ఎంవిసీపీ మార్గదర్శకత్వంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ గంపా నాగేశ్వరరావు సమర్థ నాయకత్వంలో డిస్ట్రిక్ట్ 320 హెచ్ కొత్త శిఖరాలను అధిరోహిస్తుందన్నారు. నాయకత్వం, స్నేహబంధాలలో కొత్త మైలురాళ్లను చేరుకుంటుందన్నారు.

ఈ సందర్భంగా అదనపు డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ కొత్తపల్లి రాంబాబు మాట్లాడుతూ ఇటువంటి దూరదృష్టి గల నాయకుల సారథ్యంలో సేవ చేసే అవకాశం దక్కడం తన అదృష్టమని అన్నారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ ఏడాది అక్టోబర్ -నవంబర్‌లో జనగణన ముందస్తు సర్వే

న్యూఢిల్లీ : 2027లో చేపట్టనున్న జనగణన కోసం ముందస్తు సర్వే ఈ ఏడాది అక్టోబర్ -నవంబర్‌ల మధ్య నిర్వహించనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ మేరకు పలు రాష్ట్రాల్లోని సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టరేట్‌లకు (డిసిఒ) రిజిస్ట్రార్ జనరల్ మరియు సెన్సెస్ కమిషనర్ (ఆర్‌జి అండ్ సిసిఐ) పలు సూచనలు జారీ చేశారు. ఏప్రిల్ 1,2026 మరియు ఫిబ్రవరి 28,2027 మధ్య రెండు దశల్లో నిర్వహించనున్న జనగణనకు సంబంధించి ముందస్తు సర్వే అవసరమని పేర్కొన్నారు. ఇది భారత్ చేపట్టనున్న మొదటి డిజిటల్ జనగణన మరియు కులగణనలో మొదటిది కావడం గమనార్హం.ముందస్తు సర్వేలో భాగంగా ప్రజలను అడగాల్సిన ప్రశ్నలు, డేటా సేకరణ పద్ధతులు, శిక్షణ సామర్థ్యం, లెక్కలు, ఇతర వివరాలు, ప్రింటింగ్ ప్రక్రియలు మరియు సమాచార నాణ్యతను మూల్యాంకనం చేస్తుందని భారత రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ తెలిపారు. జనగణన ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను కూడా గుర్తించవచ్చని అన్నారు. డేటాను సేకరించడానికి మొదటిసారిగా మొబైల్ యాప్‌ను వినియోగించనున్నామని, స్వీయ గణన,డిజిటల్ మ్యాపింగ్ సాధనాలు,రియల్ టైమ్ పర్యవేక్షణ మరియు నిర్వహణ కోసం వెబ్ ఆధారిత పోర్టల్ వంటి ఇతర అంశా లను కూడా జనగణన ముందస్తు సర్వేలో చేపట్టనున్నట్లు పలు రాష్ట్రాల డిసిఒలకు తెలిపారు.చివరిసారిగా జనగణనను 2011లో చేపట్టారు. సాధారణంగా పదేళ్ల కొకసారి జనగణన నిర్వహించాల్సి వుంది. అయితే 2021లో కొవిడ్ మహమ్మారి కారణంగా ఈ ప్రక్రియకు ఆటంకం ఏర్పడింది. ఇది ప్రస్తుతం 2027కి పూర్తి కానుంది. ప్రణాళిక ప్రకారం.. 2021జనగణనకు సంబంధించి ముందస్తు వ్యాయామం 2019లో చేపట్టినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 76 జిల్లాల్లో 26 లక్షలకు పైగా ప్రజలను ఇందులో చేర్చారని పేర్కొన్నాయి. 2019లో రాష్ట్ర ప్రభుత్వాల నుండి సుమారు 6,000 మంది గణనదారులు, 1100 మంది పర్యవేక్షకులు పాల్గొన్నారని ఆ వర్గాలు వెల్లడించాయి.

# హైదరాబాద్ చర్లపల్లిలో డ్రగ్స్ ముఠా గుట్టు రట్టు

- కెమికల్ ఫ్యాక్టరీ పేరుతో డ్రగ్స్ తయారీ
- బంగ్లాదేశీ మహిళ అరెస్ట్‌తో బయటపడ్డ డ్రగ్స్ గుట్టు
- రూ. 12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ లభ్యం
- 32 వేల లీటర్ల రా మెటీరియల్ స్వాధీనం
- 13 మందిని అరెస్ట్ చేసిన మహారాష్ట్ర పోలీసులు





**చర్లపల్లి, సెప్టెంబర్ 06, (తెలంగాణ దిశ)** :హైదరాబాద్ శివార్లలోని చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతం కేంద్రంగా నడుస్తున్న అతి పెద్ద డ్రగ్స్ రాకెట్ ను శనివారం పోలీసులు ఛేదించారు. ఓ రసాయన ఫ్యాక్టరీ ముసుగులో మాదక ద్రవ్యాలు తయారు చేస్తున్న ఈ ముఠా గుట్టును రట్టు చేసి, సుమారు రూ. 12 వేల కోట్ల విలువైన ఎండీ (మెఫెడ్రోన్) డ్రగ్స్, ముడి రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 12 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. బంగ్లాదేశ్ కు చెందిన యువతి మహారాష్ట్ర నార్కోటిటెక్ పోలీసులకు పట్టు బడటంతో హైదరాబాద్ చర్లపల్లి పారిశ్రామిక వాడ ఫేజ్ 5 నవోదయ కాలనీలోని ప్లాట్ నెంబర్ 193 లో గుట్టుచప్పుడు కాకుండా గత కొన్నేళ్లుగా నడుస్తున్న డ్రగ్స్ తయారీ కేంద్రం వెలుగులోకి వచ్చిందని సమాచారం. దేశం మొత్తానికి చర్లపల్లి నుండే డ్రగ్స్ సరఫరా అవుతున్నట్లు అనుమానిస్తున్నారు.





# భక్తిశ్రద్ధలతో పూజలు...

- కోలాహలంగా నిమజ్జనం..





యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతరం గ్రామంలో భజరంగ్ యూత్ అసోసియేషన్ (హనుమాన్ గుడి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్‌రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతి శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు చింతల వెంకటేశ్వర రెడ్డిని ఘనంగా సన్మానించారు.

– (భువనగిరి, తెలంగాణ దిశ)

# టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు

టిపిసిసి అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడబాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా భవన్ లో శనివారం ఆయనను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థలు, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన విజయ దుందుభి మోగించంచబోతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసి కార్యదర్శి విశ్వనాథన్, కాంగ్రెస్ నాయకులు కత్తి వెంకటస్వామి, ఝాన్సీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– (కుత్బుల్లాపూర్, తెలంగాణ దిశ)



# గాజులరామారంలో ఘనంగా గణపతి పూజలు





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 06, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్ పరిధిలో శనివారం పలు వినాయక మండపాలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఓక్షిత్ హిల్స్ వ్యూ, యండమూరి లేఅవుట్, కైలాస్ హిల్స్ కాలనీవాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి పూజలలో ముఖ్యతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఓక్షిత్ హిల్స్ వ్యూ, యండమూరి లేఔట్, కైలాస్ హిల్స్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు సిహెచ్. బుచ్చిరెడ్డి, సాయి ప్రసాద్, సురేందర్, సోమిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవి, చందు, వెంకటేశ్వర్ రెడ్డి, రాజు, యాదన్న, సందేశ్ రెడ్డి, కొల్లు సందీప్, శ్రీకాంత్ రెడ్డి, సురేంద్ర, వేణు, గణేష్, సురేష్, రాము, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ...



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం ఖాజీ మెహల్లాకు చెందిన బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు ఎండి మజార్ పాషా బాబ్ తండ్రి రిటైడ్ జ్యుడిషియల్ ఎంప్లాయ్ మహమ్మద్ ఖాజా మియా ఇటీవల పరమపదించారు. శనివారం వారి నివాసానికి వెళ్ళి కుటుంబానికి పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు.

(భువనగిరి, తెలంగాణ దిశ)

# గణపతి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి



- కాంగ్రెస్ నేత సిద్ధనోళ్ల సంజీవరెడ్డి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 06, (తెలంగాణ దిశ)** :గణపతి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి ఆకాంక్షించారు. శనివారం ఆయన 125 వ డివిజన్ గాజుల రామారావు సుభాష్ చంద్రబోస్ నగర్ లో నవీన్ అండ్ యూత్ ఎల్లమ్మ పోచమ్మ గుడిలో ఏర్పాటు చేసినగణపతి ప్రతిమకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాజుల రామారం బాలాజీ లేఔట్ లో ఏర్పాటు చేసిన గణనాథుడి పూజలో పాల్గొన్నారు. గాజుల రామారం యండమూరి కాలనీ కమిటీ హాల్ లో స్థానిక అధ్యక్షుడు చంద్రశేఖర్ ఏర్పాటుచేసిన గణనాథుడి పూజలో కూడా ఆయన పాల్గొని గణపతి దేవుడు ఆశీస్సులను అందుకున్నారు. ఈ కార్యక్రమాలలో పలువురు స్థానికులు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ నేతలు, స్థానిక అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేయాలి



తొర్రూరు: మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ కోరారు. డివిజన్ కేంద్రంలోని విశ్రాంతిభవనంలోముదిరాజ్ మహాసభ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ తో కలిసి సహదేవ్ మాట్లాడారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులకు ఎంపీపీ, జెడ్పిటిసి, సర్పంచ్, ఎంపీటీసీ వంటి పదవులు కేటాయించాలని కోరారు. అకాల వర్షాలతో చెరువులు కుంటలు తెగి మత్స్య సంపద కొట్టుకుపోయిందని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు. మత్స్య కార్మికులకు పెన్షన్లు, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. అభయ హస్తం లో భాగంగా కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ -ఏ కి మార్చుతామని హామీ ఇచ్చారని,దానికి కట్టుబడి ఉండాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. సమస్యల సాధనకై ఈనెల 31న మహబూబాబాద్ లోని బాలాజీ గార్డెన్ లో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించే విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.జిల్లా మత్స్య సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు

రమేష్ మాట్లాడుతూ.. ముదిరాజుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్- లిమిటెడ్ ఏర్పాటు చేస్తూ దానికి తగ్గట్టుగా నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ కు రూ. 3 వేల కోట్లు కేటాయించాలని కోరారు. తెలంగాణ మత్స్య అభివృద్ధి కొరకు తెలంగా ణ ఫిషరీస్ ఫెడరేషన్ కు ఎన్నికలు నిర్వహించాలని,పాలక మండలి ఏర్పాటు చేయాలని వారు కోరారు. చెరువులపై మత్స్యకారులకు మాత్రమే హక్కులు ఉండే విధంగా చట్టం తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల సోమయ్య,నాయకులు గంధం చంద్ర మూర్తి,శంకర బోయిన యాకన్న, పులుగుజ్జ మహేష్, కొండా వెంకన్న, పులుగుజ్జ రామచంద్రు, గుంటుక కుమార్, బాషబోయిన పూర్ణచందర్ కుంట రవి లు పాల్గొన్నారు.

# కమాన్ పూర్ మండలంలో పాక్షికంగా దెబ్బతిన్న ఇల్లు

కమాన్ పూర్: కమాన్ పూర్ మండలంలో గత రెండు రోజులుగా వర్షాలు ఎడతెరిపి కురుస్తున్నాయి. మండలంలోని చెరువులు కుంటలు జలకలతో కలలాడుతున్నాయి. కమాన్ పూర్ క్రాస్ రోడ్డు బాపూజీ నగర్ లో కొత్త ప్లాట్ లలో సురేష్ కు చెందిన నూతన గృహం ప్రహరీ గోడ పూర్తిగా పడిపోగా ఇంటి పరిస్థితి ప్రమాదకరంగా మారింది. అలాగే గుండారంలో జీ రమేష్ కు చెందిన ఇంటి పైకాపు పూర్తిగా కూలిపోయింది. గుండారం రిజర్వాయర్ లోకి గౌరిగుండం ద్వారా భారీగా నీరు చేరడంతో మత్తడి పైనుండి జాలు పాడుతోంది.

# సంపాదకీయం

## ప్రతి ఐదేళ్లలో 60 శాతం పెరుగుదల

బంగారం ధర మళ్లీ ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరువ అవుతోంది. బంగారం ధర ఆకాశమే హద్దుగా దూసుకుపోతోంది. గత ఇరవై ఏళ్లలో పసిడి ధరల వేగం చూస్తే మతిపోతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 2000వ సంవత్సరంలో రూ.4,400 ఉండగా.. 2005 నాటికి రూ.7 వేలకు పెరిగింది. 2010లో తులం బంగారం ధర రూ.18,500గా ఉండగా.. 2015 నాటికి రూ.26,300కి చేరుకుంది. 2020లో 10 గ్రాముల బంగారం ధర రూ.48,600గా ఉంది.ప్రస్తుతం తులం బంగారం ధర రూ.1,03,000గా ఉంది. పసిడి ప్రతి ఐదేళ్లకు సగటున 50 నుంచి 60 శాతం దాకా పెరుగుతూ చ్చింది. ఏడాదికి కనీసం 15 శాతం రేటు పెరుగుతోంది. నిజానికి కరోనా సమయంలో బంగారం ధర పెరిగినా.. తులం బంగారం రూ.లక్షకు చేరడానికి మరో పదేళ్లు పడుతుందని అప్పట్లో అంచనా వేశారు. కానీ ఆ అంచనాలన్నీ తప్పని నిరూపిస్తూ.. ఐదేళ్లు తిరక్కుండానే.. పుత్తడి రూ.లక్ష దాటి సామాన్యుల్ని బెదరగొడుతోంది.భౌగోళిక రాజకీయ అనిశ్చితుల తరుణంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడం బంగారం ధరల పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ ధరలు చూశాక అసలు బంగారం ఎలా కొనాలా అని సామాన్యులు బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు. ఓవైపు పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. మరోవైపు పండగల సీజన్ ప్రారంభం కాబోతోంది. ఇలాంటి టైమ్ లో పసిడి అందుబాటులో లేకుండా పోవడం సామాన్యుడికి మింగుడుపడటం లేదు. తులం బంగారం రూ.లక్ష పెట్టి కొని కూతుళ్ల పెళ్లిళ్లు చేయడం మధ్యతరగతి తండ్రులకు తలకు మించిన భారంగా మారింది. కానీ భారతీయ సమాజంలో పెళ్లంటే.. బంగారం తప్పనిసరి. అలాంటి పసిడి కొనే పరిస్థితి లేకపోవడంతో.. చాలా కుటుంబాల ప్లాన్లు తల్లకిందులౌతున్నాయి. కొంతమంది ఇతరత్రా ఖర్చు?లు తగ్గించుకుని, మరికొంతమంది బడ్జెట్ ఇంకా పెంచుకుని ఏవో తంటాలు పుడతున్నారు. కానీ మెజార్టీ మిడిల్ క్లాస్ తండ్రులు మాత్రం దేవుడిపైనే భారం వేసి నెట్టుకొస్తున్నారనే చెప్పాలి జూలై నెలలో కాస్త తగ్గుముఖం పట్టినట్టు అనిపించిన బంగారం ధరలు ఈ నెల మొదటి వారంలో ఊహించని విధంగా భారీ పెరుగుదలను నమోదు చేశాయి.భారతీయులకు బంగారు ఆభరణాలు అంటే ఎంత ఆసక్తి ఉంటుందో తెలిసిందే. ముఖ్యంగా పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు, పండగల సమయాల్లో కచ్చితంగా గోల్డ్ జువెల్లరీ కొనుగోలు చేస్తుంటారు. ఆడపిల్ల పెళ్లి సమయంలో వారికి బంగారం పెడతారు. ఇది మన దగ్గర ఎప్పటినుంచో సంప్రదాయంగా ఉంది. ఇంకా ఏదైనా చిన్న పిల్లల ఫంక్షన్ల సమయాల్లో బంగారాన్నే గిఫ్ట్‌గా ఇస్తుంటారు. అంతటి డిమాండ్ ఉంటుంది. ఈ డిమాండ్ దృష్ట్యానే రేట్లు ఉంటాయి. ఇక ఇటీవలి కాలంలో అంతర్జాతీయంగా బంగారానికి ఊహించని స్థాయిలో డిమాండ్ పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రేట్లు కూడా రికార్డు స్థాయి గరిష్టాలకు ఎగబాకుతున్నాయి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాలతో డాలర్ ప్రభావితం అవడం, యూఎస్ విధిస్తున్న సుంకాలు వెరసి బంగారం ధరలు పెరుగుతున్నాయి. సాధారణంగా డాలర్ బలం పుంజుకుంటే బంగారం ధరలు తగ్గుముఖం పడతాయి. ప్రపంచ విపణిలో బంగారం ధరలకు డాలర్ విలువకు మధ్య అవినాభావ సంబంధం ఉంటుంది. ప్రస్తుతం గ్లోబల్ ఉద్రిక్తతల మధ్య మార్పులకు లోనవుతున్న బంగారం ధరలు ప్రస్తుతం పెరుగుతున్నాయి.ట్రంప్ టారిఫ్ లు పలు దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదిపేశాయి. మార్కెట్లలో అనిశ్చితి రాజ్యమేలుతోంది. ఇలాంటి సంక్షోభ, సంక్లిష్ట సమయాల్లో బంగారం సురక్షిత పెట్టుబడి సాధనంగా ఉంటుంది. తద్వారా పెట్టుబడిదారులు ఇటువైపు మొగ్గుచూపుతారు. దీంతో రేట్లు కూడా పెరుగుతుంటాయి. భారత్ సహా పలు దేశాలపై ట్రంప్ పెద్ద మొత్తంలో దిగుమతి సుంకాల్ని విధించారు. గోల్డ్ రేటు భారీగా పెరగ్గా.. మళ్లీ రష్యా చమురు వివాదం పరిష్కారం అయ్యే వరకు భారత్‌తో చర్చలేం ఉండవని ట్రంప్ చేసిన ఒక్క ప్రకటనతో బంగారం రేట్లు మళ్లీ భారీగా పుంజుకున్నాయి. ఆల్ టైమ్ హైని నమోదు చేశాయి.అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు, డాలర్ విలువ క్షీణించడం వంటివి కూడా పసిడి వైపు పెట్టుబడులు మళ్లడానికి కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. చిప్ దిగుమతులపైనా 100 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ బెదిరింపులకు దిగుతుండడంతో మరోసారి వాణిజ్య యుద్ధ భయాలు నెలకొన్నాయి. ఇవి బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయి. ఇప్పటివరకు పన్ను మినహాయింపు కింద ఉన్న స్విట్జర్లాండ్ బంగారంపై కొత్త టారిఫ్ వల్ల ప్రపంచ పసిడి మార్కెట్లో సరఫరా దెబ్బతినే అవకాశం ఉంది. ప్రధానంగా అమెరికా జాబ్ మార్కెట్ బలహీనత, ఫెడ్ వడ్డీ రేట్ల కోత ప్రభావం బంగారంపై డైరక్ట్ గా పడుతోంది.మన దేశంలో కేవలం నగల కోసమే కాకుండా బంగారాన్ని పెట్టుబడిగా చూసే ధోరణి కూడా పెరిగింది. మన దగ్గర పెట్టుబడి మార్గాల విషయానికొస్తే బంగారంతో పాటు భూమి, ఫిక్స్ డ్ డిపాజిట్లున్నా యి. ఎక్కువ మంది భారతీయుల దృష్టిలో ఉన్న పెట్టుబడి ఆప్షన్లు ఇవే. కాకపోతే బంగారం, ఫిక్స్ డ్ డిపాజిట్ల కంటే భూమిపై పెట్టిన పెట్టుబడికే ఎక్కువ ప్రతిఫలం వస్తుందని గణాంకాలు చెబుతున్నాయి. పాతికేళ్ల క్రితం 10 గ్రాముల బంగారం ధర రూ.4 వేలు. అదే ఇప్పుడు 10 గ్రాముల బంగారం ధర రూ.1,04.000. అంటే 2000వ సంవత్సరంలో 25 తులాలు బంగారం కొనుంటే.. ఇప్పుడు పాతిక లక్షల రూపాయలు అవుతాయి. అదే 2000వ సంవత్సరంలో రూ. లక్ష పెట్టి భూమి కొంటే.. అదిప్పుడు రూ. కోటి అవుతుంది. అదే పాతికేళ్ల క్రితం రూ.లక్ష ఫిక్స్ డ్ డిపాజిట్ చేస్తే.. ఇప్పుడు రూ.16 లక్షలు అవుతుంది. ఇక్కడ ఫిక్స్ డ్ డిపాజిట్ కంటే బంగారంపై ఎక్కువ ప్రతిఫలం వస్తోంది. కానీ దాని కంటే భూమి మీద పెట్టే పెట్టుబడికి మరింత ప్రతిఫలం వస్తుందని రుజువైపోతోంది. ప్రస్తుతం ఆకాశాన్నంటుతున్న పసిడి ధరను దృష్టిలో పెట్టుకుని చూస్తే.. బంగారం కంటే భూమిపై పెట్టుబడి పెట్టడమే మేలనే అభిప్రాయాలు వస్తున్నాయి.

# జర్నలిస్టుల సంక్షేమంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి

## - ఎన్ యుజె(ఐ) కార్యవర్గ సమావేశంలో టీఎస్ జెయు నేతలు







**విజయవాడ,సెప్టెంబర్ 06, (తెలంగాణ దిశ) :** జర్నలిస్టుల సంక్షేమంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని నేషనల్ నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ హోటల్ ఐలాపురం కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం ఎన్ యూజే(ఐ) కార్యవర్గ సమావేశాలు ఏపీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బడే ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఎన్ యూజె (ఐ) జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ,సెక్రటరీ జనరల్ త్రియుగ్ నారాయణ తివారీ, జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శి, టిఎస్ జెయూ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని,ఎన్ యూజె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్ర మోహన్ హాజరయ్యారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, భద్రత పలు అంశాలపై సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. ఎన్ యూజె (ఐ) గత 52 సంవత్సరాలుగా దేశ వ్యాప్తంగా 23 రాష్ట్రాలలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని తెలిపారు. పురుషోత్తం నారగౌని మాట్లాడుతూ టిఎస్ జెయు తెలంగాణలో జర్నలిస్టుల పక్షాన అండగా నిలుస్తుందని అన్నారు. ఇప్పటికే తమ యూనియన్ ద్వారా జర్నలిస్టులకు రూ. 5 లక్షల ప్రమాద భీమా కల్పించామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నా నూతన అక్రిడేషన్లు ఇవ్వడం లేదని, తక్షణమే అక్రిడేషన్లు జారీ చేయాలన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాల్లో ప్రత్యేక కోట కల్పించాలని కోరారు. ప్రతి జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 23 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పావుశెట్టి శ్రీనివాస్, తడుక సుధాకర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మాటి రవీందర్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ దీర్, నాయకులు సతీష్, ఎండి. రియాజ్, ఎం. విష్ణు మోహన్ తదితరులు పాల్గొన్నారు.




# ఏపీకి మరో ప్రతిష్టాత్మక సంస్థ

**విజయవాడ, తెలంగాణ దిశ :** ఏపీలో మరో ప్రతిష్టాత్మక సంస్థ కొలువుదీరనుంది. రాష్టంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు కానుంది. ఇందుకోసం విజయవాడ సమీపంలో భూముల ను అన్వేషిస్తున్నారు. 15 ఎకరాల్లో ఈ ప్రాంగణం ఏర్పాటు చేయను న్నారు. మరోవైపు మనదేశంలో ఇప్పటి వరకూ రెండుచోట్ల మాత్రమే ఐఐపీఎం ప్రాంగణాలు ఉన్నాయి. ఏపీలో ఏర్పాటయ్యేది మూడోది కానుంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో ప్రతిష్టాత్మక సంస్థ రానుందా అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఏపీలో కొలువుదీరనున్నట్లు తెలిసిం ది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ (ఐఐపీఎం) ఏపీలో తమ బ్రాంచిని నెలకొల్ప నున్నట్లు సమాచారం. విజయవాడలో ఇందుకు అనువైన భూమిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. విజయవాడకు సమీపంలో 15 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం భూములను కేటాయించిన అనంతరం.. భవన నిర్మాణాల కోసం కేంద్రం నిధులు కేటాయించనుంది.మరోవైపు ప్రస్తుతం మన దేశంలో రెండు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ కేంద్రాలు ఉన్నాయి. ఏపీలో ఏర్పాటైతే మూడోది కానుంది. కర్ణాటక, అస్సాం రాష్ట్రాలలో మాత్రమే ఐఐపీఎంలు ఉండగా.. తాజా ప్రతిపాదనలు ఫలించి కార్యరూపం దాల్చితే ఆంధ్రప్రదేశ్ కూడా వాటి సరసన చేరనుంది. మరోవైపు ఏపీ ప్రభుత్వం విజయవాడలో ఐఐపీఎం కోసం భూమి కేటాయించి.. అందులో నిర్మాణాలు జరిగేందుకు కొంచెం సమయం పట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అప్పటి వరకూ ట్రైనింగ్, రీసెర్చ్ కార్యకలాపాల కోసం విజయవాడలో ఓ భవనంలో ఆఫీస్ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ ద్వారా అగ్రికల్చరల్ ఎగ్జిపోర్టు బిజినెస్ మేనేజ్‌మెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, అగ్రి బిజినెస్ అండ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ వంటి కోర్సులలో బోధన జరగనుంది. యూజీ, పీజీ రెండు విభాగాల్లో కోర్సులు ఉంటాయి. ఏపీలో ఏర్పాటు చేసే ఐఐపీఎం ప్రాంగణంలో అండర్ గ్రాడ్యుయేట్‌లో 60, పోస్టు గ్రాడ్యుయేషన్‌లో 30 సీట్లు అందుబాటులో ఉంటాయని అధికారులు చెప్తున్నారు. 1993లో బెంగళూరులో ఇండియన్ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ స్థాపించారు. ఆగ్రోబిజినెస్, ప్లాంటేషన్, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రికల్చరల్ ఎగ్జిపోర్ట్ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు అందిస్తూ ఉంటుంది. వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రత్యేక ప్రొఫెషనల్స్‌ను తయారు చేయడం దీని ఏర్పాటు వెనుక ఉద్దేశం.

# కేసీఆర్ కు ఏమైంది..?



**హైదరాబాద్, తెలంగాణ దిశ :** తెలంగాణ రాజకీయాలలో గులాబీ దళపతి కేసీఆర్ ది ప్రత్యేకమైన ముద్ర. ముఖ్యంగా గడచిన పది సంవత్సరాలలో ఆయన తెలంగాణ రాజకీయాలను శాసించారు. తెలంగాణ రాజకీ యాలను శ్వాసించారు. దక్షిణాది నుంచి ఏకంగా దేశ రాజకీయాలలో ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని అనుకున్నారు. అన్నీ అనుకున్నట్టు జరిగితే కెసిఆర్ ఈ సమయానికి దేశ రాజకీయాలలో కీలకపాత్ర పోషించేవారు. కానీ ఆయన అనుకున్నవి నెరవేరలేదు కాబట్టి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షానికి మాత్రం పరిమితమయ్యారు. అప్పట్లో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో కూడా ఆయన వేలు పెట్టారు. కానీ అక్కడ కూడా ఆయన ఊహించని ఫలితమే వచ్చింది.తెలంగా ణలో 2023 లో జరిగిన ఎన్నికల్లో కెసిఆర్ ఊహించని ఫలితం వచ్చింది. దానికి తోడు ఆయన కామారెడ్డిలో పోటీ చేసి ఓడిపోయారు. అంతేకాదు తెలంగాణలో ప్రభుత్వం కొలువు తీరే క్రమంలోనే ఆయన తన ఇంట్లో కాలు జారిపడ్డారు. ఆ సమయంలో ఆయన కాలు ఫ్రాక్చర్ అయింది. కొంతకాలం ఆసుపత్రిలో చికిత్స పొందారు. అనంతరం శస్త్ర చికిత్స చేయించుకుని శాసనసభలోకి అడుగుపెట్టారు. శాసనసభకు ఆయన రెండు మూడు పర్యాయాలకు మించి ఎక్కువ హాజరు కాలేదు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోనూ కర్ర పట్టుకొని కేసీఆర్ ప్రసంగించారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఇక మధ్య మధ్యలో కెసిఆర్ తరచూ అనారోగ్యానికి గురి కావడం.. పరీక్షలు చేయించుకోవడం పరిపాటిగా మారిపోయింది.ఇటీవల కూడాగులాబీ దళపతి అనారోగ్యానికి గురయ్యారని వార్తలు వచ్చాయి. ఆయన రక్తంలో సోడియం నిలువలు పెరిగిపోయాయని.. వైద్యులు బయటికి వెల్లడించారు. వైద్యులబృందం నేరుగాఆయనఉన్న వ్యవసా య క్షేత్రానికి వెళ్లి పరీక్షలు నిర్వహించారని.. కెసిఆర్ ఆరోగ్యానికి పెద్దగాఇబ్బంది లేదని గులాబీ మీడియా వెల్లడించింది. దీనికి తోడు కొంతకాలంగా కేసీఆర్‌కుటుంబంలో రాజకీయంగా విభేదాలు చోటుచే సుకున్నాయి. ముఖ్యంగా గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు.. గులాబీ పార్టీ శాసనమండలి సభ్యు రాలు కల్వకుంట్ల కవిత మధ్య రాజకీయంగా విభేదాలు ఏర్పడినట్లు తెలుస్తోంది. లేఖల లీకులు, కార్మిక సంఘ గౌరవ అధ్యక్ష పదవి నుంచి జాగృతి అధినేత్రిని తొలగించడం వంటి పరిణామాలు ఇటీవల కాలంలో చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో సోదరి సోదరుల మధ్య పూడ్చలేని అగాధం ఏర్పడిందని తెలుస్తోంది. దీనిని గులాబీ మీడియా ఖండించినప్పటికీ.. అంతర్గతంగా జరుగుతోంది అదేనని సమాచారం.ఎంత అనారోగ్యానికి గురైనప్పటికీ కెసిఆర్ ముఖంలో కొద్దిగా తేడా ఉండేది కాదు. పైగా ఆయన నిబ్బరంగా ఉండేవారు. కానీ తన సతీమణితో కలిసి గణపతి చవితి వేడుకల్లో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాకు విడుదల చేసిన ఫోటోలో కేసీఆర్ అంతగా ఆరోగ్యంగా ఉన్నట్టు కనిపించడం లేదు. ఆయన ముఖం కూడా కాస్త నల్లగా మారిపోయింది. అంతేకాదు ముఖంలో కళ కూడా కనిపించడం లేదు. రాజకీయంగా కుటుంబ సభ్యుల మధ్య చోటు చేసుకుంటున్న వివాదాలు.. అనారోగ్య సమస్యలు గులాబీ దళపతిని ఇలా మార్చేస్తున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే గులాబీ మీడియా మాత్రం వాటిని ఖండిస్తోంది. గులాబీ దళపతి బలంగా ఉన్నారని.. దృఢంగా ఉన్నారని.. లేనిపోని వ్యాఖ్యలు చేసి అనవసరమైన వివాదాలకు కారణం కావద్దని సూచిస్తుంది.

# అరకు కాఫీకి కొత్త కష్టం..



## గిరిజన రైతుల గుండెల్లో గుబులు

- అరకు కాఫీ తోటల్లో తొలిసారిగా 'కాఫీ బెర్రీ బోరర్' తెగులు గుర్తింపు
- కాఫీ గింజలను పూర్తిగా తొలిచివేస్తున్న ప్రమాదకరమైన కీటకం
- అరకులోయ మండలం పకనకుడి గ్రామంలోని ఓ తోటలో వెలుగులోకి
- యుద్ధప్రాతిపదికన నివారణ చర్యలు చేపట్టిన కేంద్ర కాఫీ బోర్డు
- ఏజెన్సీ వ్యాప్తంగా 11 మండలాల్లో ప్రత్యేక సర్వేలు ప్రారంభం

**అరకు, తెలంగాణ దిశ :** ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన అరకు కాఫీకి సరికొత్త ముప్పు ఎదురైంది. కాఫీ పంటను సర్వనాశనం చేసే అత్యంత ప్రమాదకరమైన 'కాఫీ బెర్రీ బోరర్' తెగులు ఏజెన్సీ ప్రాంతంలో తొలిసారిగా వెలుగుచూడటం గిరిజన రైతుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. 2000లో ఈ తెగులును హవాయిలో గుర్తించారు. అంతర్జాతీయంగా కాఫీ తోటలను నాశనం చేసే ఈ తెగులును మొదటిసారిగా మన ప్రాంతంలో గుర్తించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వారం రోజుల క్రితం అరకులోయ మండలం, పకనకుడి గ్రామంలోని సిరగం సువర్ణ అనే రైతుకు చెందిన కాఫీ తోటలో ఈ తెగులును కేంద్ర కాఫీ బోర్డు అధికారులు గుర్తించారు. పకనకుడి గ్రామంతో పాటు పరిసర మాలిసింగరం, మాలివలస, తుర్రయిగూడు, మంజగూడలోనూ కొన్ని మొక్కల్లో ఈ తెగులు కనిపించినట్టు కేంద్ర కాఫీ బోర్డు అధికారులు చెబుతున్నారు. 'హైపోథెనెమస్' అనే ఈ కీటకం కాఫీ పండులోకి రంధ్రం చేసుకుని ప్రవేశిస్తుంది. లోపలున్న గింజను పూర్తిగా తినేసి, అక్కడే సొరంగాలు ఏర్పాటు చేసుకుని గుడ్లు పెడుతుంది. ఒక్కో కీటకం 50కి పైగా కాఫీ కాయ/పండు లోపల ఏర్పాటు చేసుకున్న సొరంగంలో గుడ్లు పెడుతుంది. 35 రోజులకు ఒక్కో గింజ నుంచి 30 నుంచి 40 కీటకాలు పుట్టుకొచ్చి, ఇతర కాయలకు వేగంగా వ్యాపిస్తాయి. ఈ విధంగా పంటను పూర్తిగా నాశనం చేసే శక్తి ఈ తెగులుకు ఉంది. ఈ తెగులు ఉనికిని గుర్తించిన వెంటనే కాఫీ బోర్డు శాస్త్రవేత్తలు రంగంలోకి దిగారు. తెగులు నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ఏజెన్సీలోని 11 మండలాల్లో ప్రత్యేక సర్వేలు నిర్వహిస్తూ, తెగులు వ్యాప్తిని అంచనా వేస్తున్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.

# విశాఖపట్నంలో టెస్ట్ బెడ్ ప్రతిపాదనలు




**విశాఖపట్టణం, తెలంగాణ దిశ :** దేశంలో వాతావరణ అంచనాలు మరింత కచ్చితం గా ఉండేందుకు కేంద్రం 'మిషన్ మౌసం' ద్వారా టెస్ట్‌బెడ్‌లను ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో తీర ప్రాంత అధ్యయ నం కోసం ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. అత్యాధునిక పరికరాల ద్వారా సేకరించిన సమాచారాన్ని విద్యార్థులు, పరిశోధకులు వాతావరణ పరిశోధనలకు ఉపయోగించనున్నారు. తుఫానులను ముందుగా గుర్తించేందుకు మొబైల్ రాడార్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా విపత్తుల వల్ల జరిగే నష్టాన్ని తగ్గించవచ్చు. కేంద్రం దేశంలో వాతావరణ అంచనాలు మరింత కచ్చితంగా ఉండేందుకు.. అంచనాల్లో కచ్చితత్వంపై ఫోకస్ పెట్టింది. దీని కోసం 'మిషన్ మౌసం' ద్వారా దేశంలో చాలా చోట్ల టెస్ట్‌బెడ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. పుణెలోని ఐఐటీఎం (ఇండియన్ ఇన్‌స్టిట్యూ ట్ ఆఫ్ ట్రాపికల్ మెటియరాలజీ) ఆధ్వర్యంలో ఈ టెస్ట్‌బెడ్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఏపీలోని సాగర తీర నగరం విశాఖపట్నంలో.. తీర ప్రాంత అధ్యయనం కోసం కోస్టల్ అట్మాస్ఫియరిక్ రీసెర్చ్ టెస్ట్‌బెడ్ (ఏఆర్టీ) ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయి. గత ఏడాది మార్చిలో మధ్యప్రదేశ్‌లోని సీహోర్‌లో రూ.125 కోట్లతో ఏర్పాటు చేసిన టెస్ట్‌బెడ్‌ను ప్రారంభించారు. తాజాగా ఢిల్లీ, ముంబై, చెన్నైలలో కూడా అర్బన్ టెస్ట్‌బెడ్‌లను కూడా ఏర్పాటు చేయాలని సన్నాహాలు చేస్తున్నారు.విశాఖపట్నంలో దేశంలోనే మొదటిసారిగా వాతావరణాన్ని అంచనా వేయడానికి 30 అత్యాధునిక పరికరాలు రానున్నాయి. ఈ పరికరాలు గాలిలో ఉండే చిన్న రేణువులు (ఏరోసోల్స్), మేఘాలు, గాలులు, రేడియేషన్ వంటి వాటిని గమనిస్తాయి. ఈ సమాచారాన్ని విద్యార్థులు, పరిశోధకులు భవిష్యత్తులో పరిశోధనల కోసం ఉపయోగించుకోవచ్చు. ఈ సమాచారాన్ని భవిష్యత్తులో పరిశోధనలు చేసే విద్యార్థులకు, శాస్త్రవేత్తలకు అందిస్తారు. దీనివల్ల వాతావరణంగురించి మరింత లోతుగా తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది అంటున్నారు. మా మంచి బాబుగారూ.. చంద్రబాబుకు దిష్టి తీసిన మహిళ..అమెరికాలోని నోవా (నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్) సంస్థ తుఫానులు, హరికేన్లను తెలుసు కోవడానికి మొబైల్ రాడార్లను వాడుతోంది. ఇప్పుడు అలాంటి రాడార్ ను విశాఖలో ఏర్పాటు చేయనున్నారు. ఈ రాడార్ ఉన్న వాహనం తూర్పు తీరంలో తిరుగుతూ వాతావరణాన్ని గమనిస్తుంది. తద్వారా తుఫానులు వచ్చే సమయాన్ని అంచనా వేయవచ్చు. ఈ రాడార్లను ట్రక్కుల వెనుక అమర్చుతారు.. వీటిని డాప్లర్ రాడార్లు అంటారు. విపత్తులు సంభవించే సమయంలో వాతావరణ పరిస్థితులను తెలుసు కోవడానికి ఇవి ఉపయోగపడతాయి. తుఫానుల గురించి ముందుగానే తెలుసుకోవచ్చు. ప్రతి ఏటా కుండపోత వర్షాలు, వరదలు, వడగాలుల వల్ల చాలా నష్టం జరుగుతోంది. ఈ నష్టాన్ని తగ్గించుకుంటేనే ప్రపం చంలో బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగగలం అంటున్నారు. అందుకే ప్రభుత్వం, ఇతర సంస్థలు దీనిపై శ్రద్ధ పెడుతున్నాయంటున్నారు. దీనివల్ల నష్టాన్ని కొంతమేర తగ్గించవచ్చంటున్నారు.

# తప్పుతున్న వైసీపీ అంచనాలు



**విజయవాడ, తెలంగాణ దిశ :** చంద్రబాబు అపర మేధావి. ఎలాంటి పరిస్థితులు నైనా తట్టుకోగలరు. ప్రతికూల పరిస్థితులను సైతం అధిగమించగలరు. అపజయం ఎదురైందని కృంగిపోరు. విజయం దక్కిందని విరుచుకుపడరు. గెలుపోటములను సమానంగా తీసుకునే నాయకుడు. అందుకే ఆయన ఈ సక్సెస్ను సాధించారు. 2004లో టిడిపి అధికారం కోల్పోయింది. 2009లో సైతం రెండోసారి పరాజయం చవిచూసింది. ఇక ఆ పార్టీ పని అయిపోయిందని అంతా భావించారు. కానీ 2014లో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. 2019లో అయితే ఘోర పరాజయం ఎదురైంది. ఎన్నో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్న చంద్రబాబు ఒకానొక దశలో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎదురైన పరాభవాన్ని తట్టుకోలేక పోయారు. ఏకంగా రోదించారు. కానీ ఆ రోదన నుంచి పుట్టుకొచ్చిన పట్టుదలతో.. రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి 2024లో ఘన విజయం సాధించారు. కానీ చంద్రబాబుతో పోల్చుకుంటే జగన్మోహన్ రెడ్డికి అనుభవం తక్కువ. ఇప్పుడు కూడా చంద్రబాబును తక్కువగా ఆలోచన చేస్తున్నారు జగన్ మోహన్ రెడ్డి. 2029 మనదేనని చెబుతున్నారు.జగన్మోహన్ రెడ్డి ఎప్పుడు సోషల్ మీడియా ప్రచారాన్ని వాడుకుంటారు. ఇప్పుడు కూడా ఆయన చేస్తోంది అదే. అమరావతి మునిగిపోయిందని.. వికలాంగుల పింఛన్లు తొలగిస్తున్నారని.. పథకాలు అమలు చేయడం లేదని.. రాష్ట్రంలో పాలన ఘోరంగా ఉందని.. శాంతిభద్రతలకు తీరని విఘాతం కలుగుతోందని.. ఇలా చాలా రకాల ఆరోపణలు చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమ పార్టీ తరఫున ప్రచారం చేస్తూనే ఉన్నారు. కేవలం సోషల్ మీడియా ప్రచారాన్ని మాత్రమే నమ్ముకుంటున్నారు. కానీ దానిని ఎలా తిప్పి కొట్టాలో చంద్రబాబుకు తెలుసు. ప్రస్తుతం చంద్రబాబు చేస్తోంది అదే. ఒక్కమాటలో చెప్పాలంటే జగన్మోహన్ రెడ్డిని ప్రజల్లో ఎలా చులకన చేయాలో ఒక పద్ధతి ప్రకారం చేస్తున్నారు చంద్రబాబు. దానిని గ్రహించలేకపోతోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.సోషల్ మీడియాలోవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారానికి చెక్ చెప్పేందుకు చంద్రబాబు భావిస్తున్నారు. ఒకవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులను శరవేగంగా జరిపిస్తున్నారు. వచ్చే నెలలో ప్రధాని మోదీని తెప్పించి అమరావతిలోని ఐకానిక్ భవన నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. దానికి మోడీ శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నట్లు ఆధారాలతో సహా చూపించగలుగుతున్నారు. ఇంకోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వంటివి ఎటువంటి హంగు ఆర్భాటం లేకుండా అమలు చేయగలుగుతున్నారు. దీంతో ప్రజల్లో కూడా ఒక రకమైన సంతృప్తి కనిపిస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారాలను ఒక పద్ధతి ప్రకారం తిప్పి కొడుతున్నారు. మునిగిపోయింది అమరావతి కాదని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని తేల్చి చెబుతున్నారు. ఇవి ప్రజల్లోకి బలంగా వెళ్తున్నాయి. కానీ వీటిని గుర్తించలేకపోతున్నారు జగన్మోహన్ రెడ్డి. ఒక విధంగా చెప్పాలంటే చంద్రబాబు సీనియారిటీ, జగన్మోహన్ రెడ్డి అనుభవ లేమి వంటివి స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న..

### సిఐ పాటి. నాగబాబు..



**భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ దిశ :** అన్ని దానాలకన్న అన్నదానం గొప్పదని మణుగూరు సి ఐ పాటి నాగబాబు అన్నారు.వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఎండిఓ కార్యాలయం ఎదుట మణుగూరు ఫోటో%ఙ%వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎనిమిది సంవత్సరాలుగా వినాయక చవితి త్రి రాత్రి ఉత్సవాలను ఘనంగా చేస్తున్నారు.ఈ ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని సి ఐ నాగబాబు,ఎస్సై రంజిత్ లు ప్రారంభించారు.సమాజంలో తమ వృత్తిలో ఎంతో బిజీగా ఉంటూనే ఇలాంటి దైవ కార్యక్రమాలు చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్న మణుగూరు ఫోటో%ఙ%వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ను ఆయన అభినందించారు.అనంతరం వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు.. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన అందరికీ మండల ఫోటో గ్రాఫర్స్ కృతజ్ఞతలు తెలిపారు. సుమారు రెండు వేలమంది భక్తులకు పైగా అన్న ప్రసాదాన్ని స్వీకరించారని కమిటీ సభ్యులు తెలిపారు... ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వి. కృష్ణ మోహన్, పి.శ్రీనివాస్, శ్రీనివాస్ (అఖిల) , వెంకట్, ఆనంద్,శ్రీ హరి, సురేష్, సాగర్, తులసి రాం, పి. కృష్ణ మరియు సంఘ నాయకులు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు..

# ఔటర్ రింగ్ రోడ్ అడుగులు

విజయవాడ,, తెలంగాణ దిశ : అమరావతి ప్రాంత అభివృద్ధి వేగం పెరుగుతోంది. ముఖ్యంగా రాజధానిని చుట్టుముట్టే రహదారి ప్రాజెక్ట్ అయిన అమరావతి అవుటర్ రింగ్ రోడ్ ఇప్పుడు కొత్త దశలోకి అడుగుపెట్టింది. వట్టిచేరుకు, చేబ్రోలు, పరిసర గ్రామాల్లో భూసేకరణ ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది. ఈ ప్రాజెక్ట్ మొత్తం పొడవు దాదాపు 190 కిలోమీటర్లు ఉండగా, ఇది అమరావతిని విజయవాడ, గుంటూరు, తెనాలి నగరాలతో బలమైన కనెక్టివిటీ కలిగేలా రూపుదిద్దుకుంటోంది. ఒకప్పుడు 70 మీటర్ల వెడల్పుతో ఆమోదం పొందిన ఈ రహదారి, ఇప్పుడు 140 మీటర్ల వెడల్పుతో నిర్మించబడబోతోంది. ఈ నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదం తెలిపింది, దీంతో ఈ ప్రాజెక్ట్ మరింత ఆధునికత, భవిష్యత్ అవసరాలకు సరిపోయేలా తీర్చిదిద్దబడుతోంది. అమరావతి అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ కీలక నిర్ణయం వెనుక ఉన్న కారణం భవిష్యత్ దృష్టి. మొదట్లో 70 మీటర్ల వెడల్పుతో సిక్స్-లేన్ రోడ్‌గా నిర్మాణం జరగాల్సి ఉన్నప్పటికీ, భవిష్యత్‌లో ట్రాఫిక్ పెరుగుదల, రహదారి వినియోగం దృష్ట్యా సిఎం చంద్రబాబు కేంద్రాన్ని ఒప్పించి, 140 మీటర్ల వెడల్పు కలిగిన రహదారికి గ్రీన్ సిగ్నల్ తెప్పించారు. ఈ మార్పు వల్ల కేవలం రహదారిగా కాకుండా స్మార్ట్ రోడ్ గా మారబోతోంది. రోడ్ ఇరువైపులా సర్వీస్ లేన్లు, వాణిజ్య అభివృద్ధికి అనువైన జోన్లు, భవిష్యత్‌లో 8 లేన్ల విస్తరణకు తగిన స్థలాన్ని ఈ డిజైన్ కల్పిస్తోంది. ప్రస్తుతం వట్టిచేరుకు, చెబ్రోలు, పక్క గ్రామాల్లో సర్వే పనులు జరుగుతున్నాయి. గ్రామాల్లోని రైతులు, భూస్వాములతో చర్చలు జరిపి, నష్టపరిహారం ప్యాకేజీలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల వచ్చే మార్పులు స్థానికులకు కొత్త అవకాశాలను తెరవనున్నాయి. రియల్ ఎస్టేట్ రంగం ఇప్పటికే ఈ ప్రాంతాలపై దృష్టి పెట్టింది. కొత్త రహదారులు, మెరుగైన కనెక్టివిటీతో రాబోయే రోజుల్లో అమరావతి ప్రాంతం మరింత వేగంగా అభివృద్ధి చెందనుంది. అమరావతి ప్రాజెక్ట్‌లో ప్రత్యేకత ఏమిటంటే, ఇది కేవలం రాజధాని నగరాన్ని మాత్రమే కాదు, విజయవాడ, గుంటూరు, తెనాలి వంటి కీలక నగరాలను కూడా కలుపుతుంది. ఈ రహదారి ద్వారా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. ఉదాహరణకు, గుంటూరులో నుండి అమరావతికి వెళ్లడానికి ఇంతకుముందు పట్టే సమయం సగానికి తగ్గిపోతుంది. అదనంగా, రెండు లింక్ రోడ్లు కూడా నిర్మించబడతాయి. ఒక లింక్ రోడ్ చినకాకాణి నుంచి తెనాలి వరకు, మరొకటి నరకోడూరు సమీపంలో గుంటూరును కలుపుతూ ఉంటుంది. ఈ లింక్ రోడ్లు ప్రాంతీయ రహదారి నెట్‌వర్క్‌ను బలోపేతం చేసి, ప్రజల రాకపోకలను మరింత సులభతరం చేస్తాయి. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాత, అమరావతి పరిసర ప్రాంతాల ఆర్థిక దృశ్యం పూర్తిగా మారిపోతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. పరిశ్రమలు, ఐటీ సెక్టార్, విద్యా సంస్థలు, హాస్పిటాలిటీ రంగం ఈ ప్రాంతాల వైపు ఆకర్షితమవుతాయి. భూసేకరణ వల్ల తక్షణం కొన్ని సవాళ్లు ఎదురైనా, దీర్ఘకాలిక దృష్టిలో ఇది ప్రాంత అభివృద్ధికి పునాది అవుతుంది. ఆధునిక రహదారులు కేవలం ప్రయాణ సౌకర్యాన్ని మాత్రమే కాదు, పెట్టుబడులను ఆకర్షించే శక్తిగా కూడా పనిచేస్తాయి. భూసేకరణ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం పర్యవేక్షిస్తోంది. భూమి కోల్పోతున్న వారికి తగిన నష్టపరిహారం అందేలా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. కేంద్రం, రాష్ట్రం కలిసి సమన్వయంతో ముందుకు సాగుతున్న ఈ ప్రాజెక్ట్, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలవనుంది. ప్రాజెక్ట్ భవిష్యత్‌లో విస్తరణకు అనువుగా డిజైన్ చేయబడింది. వచ్చే 20 నుంచి 30 ఏళ్లలో ట్రాఫిక్ పెరుగుదల, జనాభా వృద్ధి దృష్ట్యా ఈ రహదారి సామర్థ్యాన్ని రెట్టింపు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇది సస్టైనబుల్ డెవలప్‌మెంట్ కు ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ చుట్టూ ఉత్సాహం నెలకొంది. స్థానిక వ్యాపారులు, పెట్టుబడిదారులు ఈ ప్రాంతంలో ప్రాజెక్టులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ రహదారి వల్ల రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, ఆర్థిక అవకాశాలు కూడా విస్తరించనున్నాయి. గుంటూరు, తెనాలి, విజయవాడ ప్రాంతాల రైతులు తమ పంటలను వేగంగా, తక్కువ ఖర్చుతో మార్కెట్లకు తీసుకెళ్లగలరు. రవాణా ఖర్చులు తగ్గడం వలన వ్యాపారాలు లాభాలు పొందుతాయి. సమగ్రంగా చూస్తే, అమరావతి ప్రాజెక్ట్ కేవలం ఒక రహదారి కాదు, ప్రాంత అభివృద్ధి పథానికి మార్గదర్శకం. భవిష్యత్ అవసరాలకు సరిపోయేలా, సాంకేతికత, ఆధునికత కలగలిసిన ప్రణాళికతో అమరావతి ప్రాంతానికి కొత్త ఊపిరి ఇస్తోంది. రాబోయే సంవత్సరాల్లో ఈ ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాత, అమరావతి రాజధాని ప్రాంతం దేశంలోని ఆధునిక నగరాల సరసన నిలుస్తుందనడం అతిశయోక్తి కాదు.

## మానసిక దివ్యాంగ పాఠశాలకు ఒక లక్ష, విలువ గల వస్తువుల వితరణ




**జమ్మికుంట, తెలంగాణ దిశ :** జమ్మికుంట పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు, జమ్మికుంట ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు, రామ సాయి మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ బచ్చు శివకుమార్, ప్రేమలత, పుణ్య దంపతుల కుమార్తె అమెరికాలో నివాసం ఉంటున్న ద్వితీయ కుమార్తె శ్రీమతి కండే రాకేష్, దీపిక, జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగ పిల్లలందరికీ ఒక పూట భోజనం,ఏర్పాటు చేసి పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి అమెరికాలో ఉంటున్న శ్రీమతి కండె రాకేష్, దీపిక 30000 రూపాయల విలువ గల ఫ్రిడ్జ్ 50 వేల రూపాయల విలువగల జనరేటర్, రెండు సీలింగ్ ఫ్యాన్ లను ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు, కు అందజేశారు. ఈ సందర్భంగా బచ్చు శివ కుమార్, మాట్లాడుతూ మా పాప బర్త్డే సందర్భంగా ఈ వస్తువులను ఆశ్రమానికి వితరణ చేయడం జరిగిందని, ముమ్ముందు కూడా ఈ ఆశ్రమ అభివృద్ధిలో పాలు పంచుకొని, ఆశ్రమ అభివృద్ధికి పాటుపడతానని, చాలామంది దాతలు సహకరిస్తే, ఎంతో మంది మానసిక దివ్యాంగుల పిల్లల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని ఆయన అన్నారు. కొండ్ల నగేష్, మాట్లాడుతూ, బచ్చు శివకుమార్ వారి కూతురు కండే దీపిక దివ్యాంగ పిల్లలకు ఉపయోగపడే ఫ్రిడ్జ్,జనరేటర్, ఫ్యాన్స్ ఇవ్వడం ఎంతో అభినందనీయమని, ఈ ఆశ్రమంలో దివ్యంగ పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కండే రాకేష్ దీపికలను ఆయన అభినందించారు. ఇలాంటి సహకారం అందించిన బచ్చు శివకుమార్ ఫ్యామిలీ కు మరియు శ్రీమతి కండె రాకేష్ దీపిక కుటుంబ సభ్యులందరికీ మా పేరెంట్స్ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు, తెలిపారు. ఈ కార్యక్రమంలో, ప్రముఖ వ్యాపారి యాంసాని సమ్మయ్య, పాఠశాల సిబ్బంది,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపి గూటికి వైసీపీ నేత కొడుకు



**ఒంగోలు, తెలంగాణ దిశ :** ఏపీ రాజకీయాల్లో చంద్రబాబుకు సమకాలీకులు చాలామంది ఉన్నారు. కొందరు క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకోగా వారి వారసులను బరిలో దించారు. అయితే ఇటువంటి నాయకులంతా ఎక్కువగా తెలుగుదేశం పార్టీలో ఉన్నారు. ఒకరిద్దరు సైతం ఇతర పార్టీల్లో కొనసాగుతున్నారు. కానీ తమ పిల్లలకు సరైన రాజకీయ భవిష్యత్తు ఇవ్వలేదన్న బెంగ వారిని వెంటాడుతోంది. అటువంటి వారిలో సీనియర్ నేత కరణం బలరాం ఒకరు. ప్రకాశం జిల్లా రాజకీయాల్లో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు బలరాం. 1978లో చంద్రబాబుతో పాటు అసెంబ్లీలో ఎమ్మెల్యేగా అడుగుపెట్టారు. కానీ బలరాం కు ఒక లోటు ఉంది. మంత్రి పదవి నిర్వర్తించలేకపోవడం ఆయనకు ఉన్న లోటు. ప్రస్తుతం తన కుమారుడు వెంకటేష్ కు సరైన రాజకీయ భవిష్యత్తు కల్పించాలన్న ఆలోచనలో ఆయన ఉన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. కానీ క్రియాశీలకంగా లేరు. వచ్చే ఎన్నికల నాటికి తన కుమారుడికి మంచి అవకాశం చూపించాలన్న ప్రయత్నంలో ఆయన ఉన్నారు.మొన్నటి ఎన్నికల్లో కరణం బలరాం కుమారుడు వెంకటేష్ చీరాల నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అప్పటినుంచి ఫుల్ సైలెన్స్ పాటిస్తున్నారు కరణం బలరాం. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఓ వివాహ వేడుకలో చంద్రబాబును కలిశారు బలరాం. ఇద్దరూ కొద్దిసేపు ఏకాంతంగా మాట్లాడుకున్నారు. దీంతో బలరాం టిడిపిలోకి ఎంట్రీ ఇస్తారని తెగ ప్రచారం జరిగింది. ఆయన సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో ఉండడంతో తిరిగి చేరిక ఖాయమని టాక్ నడిచింది. అయితే ఏడాది అవుతున్న బలరాం విషయంలో ఎటువంటి కదలిక లేదు. అయితే బలరాం ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం నడుస్తోంది.రాజకీయాల్లో కరణం బలరాం ది సుదీర్ఘ నేపథ్యం. ఎమ్మెల్యేగా, ఎంపీగా సేవలందించారు. ప్రకాశం జిల్లాలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. టిడిపి ఆవిర్భావం నుంచి పనిచేస్తూ వచ్చారు. ప్రకాశం జిల్లాలో పార్టీకి పెద్ద దిక్కుగా ఉండేవారు. కానీ 2019 ఎన్నికల్లో గెలిచిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు ఫిరాయించారు. అదే తన తప్పిదంగా బలరాం భావిస్తున్నారు. సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో ఉండి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో వ్యాపార పరంగా ఇబ్బందులు ఎదురుకావడంతో ఆ పార్టీలో చేరారు. అప్పటినుంచి అయిష్టగానే ఆయన కొనసాగుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడంతో ఆయన పునరాలోచనలో పడ్డారు. తెలుగుదేశం పార్టీని వీడడం తప్పుడు చర్యగా అభిప్రాయపడ్డారు. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండడం శ్రేయస్కరం కాదని భావిస్తున్నారు. పూర్వాశ్రమం తెలుగుదేశం పార్టీ వైపు ఆయన చూస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది.కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు కరణం బలరాం. అప్పట్లో ఒంగోలు పర్యటనకు వచ్చిన ఇందిరా గాంధీ పై దాడికి ప్రయత్నం జరిగింది. ఆమెను కాపాడడం ద్వారా మరింత ప్రాచుర్యం పొందారు బలరాం. 1978లో కాంగ్రెస్ పార్టీ టికెట్ లభించడంతో ఒంగోలు నుంచి పోటీ చేశారు. ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. అదే సమయంలో చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి లాంటి నేతలు సైతం తొలిసారిగా ఎమ్మెల్యేలు అయ్యారు. టిడిపి ఆవిర్భావం తర్వాత ఎన్టీఆర్ పిలుపుమేరకు ఆ పార్టీలో చేరారు. వరుసగా ఆ పార్టీ నుంచి ఐదు సార్లు గెలిచారు. 1999లో ఒంగోలు ఎంపీ స్థానానికి పోటీ చేసి గెలిచారు. 2019 ఎన్నికల్లో చీరాల నుంచి చాన్స్ ఇచ్చారు చంద్రబాబు. అయితే జగన్ ప్రభంజనంలో టిడిపి కొట్టుకుపోయింది. కానీ చీరాల నుంచి బలరాం గెలిచారు. కొద్ది రోజులకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. మొన్నటి ఎన్నికల్లో బలరాంకు బదులు కుమారుడు వెంకటేష్ పూర్తి చేసి ఓడిపోయారు.

గత కొద్దిరోజులుగా కరణం బలరాం తో పాటు కుమారుడు వెంకటేష్ సైలెంట్ గా ఉన్నారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం అంతంత మాత్రమే. తన పూర్వాశ్రమం అయిన తెలుగుదేశం పార్టీ నుంచి కుమారుడు వెంకటేష్ భవిష్యత్తుపై మంచి భరోసా వస్తే పార్టీ మారడం ఖాయమని తెలుస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి సంతనూతలపాడు నియోజకవర్గం రిజర్వేషన్ మారుతుందని.. అదే జరిగితే ఆ స్థానం నుంచి తన కుమారుడిని పోటీకి దించాలని బలరాం భావిస్తున్నారట. అందుకే పార్టీ మారేందుకు సిద్ధపడుతున్నారట. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# ఔటర్ రింగ్‌రోడ్డుపై భారీ సోలార్ ప్రాజెక్టు



**హైదరాబాద్, తెలంగాణ దిశ :** హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డును సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చేందుకు సర్కార్ సిద్ధమవుతోంది. 158 కిలోమీటర్ల మేర సోలార్ పలకలు ఏర్పాటు చేసి 100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థలం ఆదా అవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టు కోసం హెచ్‌జీసీఎల్ కన్సల్టెంట్‌లను నియమించనుంది. హైదరాబాద్ మహానగరం చుట్టూ ఉన్న 158 కిలోమీటర్ల ఔటర్ రింగ్‌రోడ్డు (ఓఆర్ఆర్) ద్వారా కరెంట్ ఉత్పత్తి చేయాలని తెలంగాణ ప్రణాళికలు రచిస్తోంది. ఓఆర్ఆర్‌ను సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చేందుకు హెచ్ఎండీఏ రెడీ అయింది. ఈ మేరకు కార్యాచరణ రూపొందించడానికి హైదరాబాద్ గ్రోత్ కారిడార్ సంస్థ (హెచ్‌జీసీఎల్) కన్సల్టెంట్‌లను నియమించనుంది. ఈ నెల 28 టెండర్లకు చివరి తేదీగా ప్రకటించారు. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే.. ఇది దేశంలోనే ఒక వినూత్నమైన, పర్యావరణ అనుకూల ప్రాజెక్టుగా నిలుస్తుంది. ప్రస్తుతం ఔటర్ రింగ్‌రోడ్డుపై నానక్‌రాంగూడ నుంచి టీఎస్‌పీఏ, నార్సింగి నుంచి కొల్లూరు వరకు 19.2 కిలోమీటర్ల మేర సోలార్ రూఫ్‌టాప్‌తో సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేశారు. దీనికి రూ.100 కోట్ల వరకు ఖర్చు చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 16 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకోగా.. ప్రస్తుతం 13 మెగావాట్ల వరకు ఉత్పత్తి అవుతోంది. ఈ విద్యుత్తును ఓఆర్ఆర్‌పై ఉన్న ఎల్ఈడీ లైట్లు, ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్నారు. తాజా ప్రణాళికల ప్రకారం.. ఓఆర్ఆర్ మొత్తం చుట్టూ సోలార్ పలకలను ఏర్పాటు చేయడం ద్వారా దాదాపు 100 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనికోసం రింగ్‌రోడ్డు మధ్యలో ఉన్న సెంటర్ మీడియన్లు, రెండు వైపులా ఉన్న సర్వీస్ రోడ్ల వెంట సోలార్ పలకలను ఏర్పాటు చేయనున్నారు. 100 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి సుమారు రూ.500 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా. ఈ ప్రాజెక్టు వలన కేవలం ఆర్థిక ప్రయోజనాలు మాత్రమే కాకుండా.. పర్యావరణానికి కూడా ఎంతో మేలు జరుగుతుంది. సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ద్వారా కార్బన్ ఉద్గారాలు గణనీయంగా తగ్గుతాయి. అలాగే, రోడ్ల మధ్యలో, సర్వీస్ రోడ్ల వెంట సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయడం వల్ల స్థలం కూడ సంబంధించిన డీపీఆర్ (వివరాల ప్రాజెక్టు నివేదిక)ను తయారు చేయడానికి కన్సల్టెంట్‌లను నియమిస్తున్నారు.

# తిరుపతికి మరో వందే భారత్ ట్రైన్



**విశాఖపట్టణం, తెలంగాణ దిశ :** దేశ వ్యాప్తంగా కేంద్రం వందేభారత్ రైళ్లను నడుపుతోంది.. ప్రధాన నగరాల మధ్య ఈ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో నడుస్తున్నాయి. అయితే కేంద్రం డిమాండ్ ఉన్న మార్గాల్లో కొత్తగా వందేభారత్ రైళ్లను ఏర్పాటు చేస్తోంది.. అలాగే రాష్ట్రాల నుంచి వచ్చే ప్రతిపాదనల్ని కూడా పరిగణలోకి తీసుకుని ఆయా రాష్ట్రాలకు వందేభారత్ రైళ్లను కేటాయిస్తున్నారు. ఇటీవల పలు వందేభారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా మరికొన్ని రూట్లలో కూడా వందేభారత్ రైళ్ల ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. ఏపీ నుంచి రెండు కొత్త వందేభారత్ రైళ్లు నడపాలని ప్రతిపాదిస్తున్నారు. ఏపీలోని విశాఖపట్నం- బెంగళూరుకు మధ్య కొత్త రైళ్లు, విశాఖపట్నం- తిరుపతి మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నడపాలని కేంద్రాన్ని కోరామన్నా ఎంపీ శ్రీ భరత్. ఈ కొత్త వందేభారత్, కొత్త రైళ్ల ప్రతిపాదనపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. అంతేకాదు మంగళపాలెం దగ్గర ఆర్‌యూబీతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తు చేశారు.. అక్కడ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేసేందుకు సానుకూలంగా ఉన్నట్లు చెప్పారు. విశాఖపట్నం రైల్వే జోన్‌కు సంబంధించిన కార్యకలాపాలు త్వరలో మొదలవుతాయని తెలియజేశారు. అంతేకాదు విశాఖపట్నం స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణపై వైఎస్సార్‌సీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని.. ఎవరూ నమ్మొద్దని కోరారు. విశాఖపట్నం-తిరుపతి వందేభారత్ రైలు అందుబాటులోకి వస్తే తిరుమల వెళ్లే భక్తులకు పండగే. మరోవైపు విజయనగరం జిల్లాలో ఉన్న శృంగవరపుకోట (ఎస్ కోట) నియోజకవర్గాన్ని విశాఖపట్నం జిల్లాలో కలపాలని ఏపీ ప్రభుత్వానికి లేఖ రాసి పంపినట్లు ఎంపీ శ్రీ భరత్ తెలిపారు. ఈ నిర్ణయంపై సానుకూల స్పందన వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీకి సంబంధించిన పలు అంశాలను క్లియర్ చేయాలని కేంద్రానికి ప్రతిపాదనలు అందజేశామన్నారు. 'దక్షిణ భారత నోడల్ హబ్‌గా విశాఖపట్నంలో డిజెబిలిటీ స్పోర్ట్స్ సెంటర్, మార్షల్ ఆర్ట్స్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదన పంపించాము' అన్నారు. విశాఖపట్నం నుంచి ఒకటి, రెండు వందేభారత్ రైళ్లను నడపాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. విశాఖపట్నం నుంచి బెంగళూరు, విశాఖపట్నం నుంచి చెన్నైకు వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లను నడపాలని గతంలో కోరారు. ముఖ్యంగా విశాఖపట్నం నుంచి బెంగళూరుకు, విశాఖపట్నం నుంచి తిరుపతికి వందేభారత్ రైలు నడపాలని కోరుతున్నారు. మరి ఈ ప్రతిపాదనలపై రైల్వేశాఖ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. వీటితో పాటుగా పలు రైల్వే స్టేషన్‌లలో ప్రస్తుతం ఏపీ మీదుగా నడిచే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని కూడా రైల్వేమంత్రిని కోరారు. ఇప్పటికే హిందూపురం రైల్వే స్టేషన్‌లో కాచిగూడ-యశ్వంత్‌పూర్ మధ్య నడిచే వందేభారత్ రైలు ఆగేందుకు రైల్వేమంత్రి అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే.

# కోర్టు మెట్లు ఎక్కుతున్న ఎమ్మెల్సీలు

**ఏలూరు, తెలంగాణ దిశ :** ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారం మరోసారి చర్చకు వచ్చింది. ఎన్నికల ఫలితాల తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చాలామంది ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. తమ ఎమ్మెల్సీ పదవులకు సైతం రాజీనామాలు ప్రకటించారు. మండలి చైర్మన్ ఫార్మేట్లో రాజీనామా లేఖలను పంపించారు. అయితే ఏడాది అవుతున్న ఆ రాజీనామాలను ఆమోదానికి నోచుకోలేదు. దీంతో వారంతా న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు సిద్ధపడుతున్నారు. అయితే తాజాగా జనసేనలో చేరిన ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణ.. హైకోర్టును ఆశ్రయించారు. ఏపీలో ఎమ్మెల్సీ రాజీనామా వ్యవహారం హైకోర్టుకు చేరింది. తన రాజీనామాను ఆమోదించాలని కోరుతూ ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ హైకోర్టును ఆశ్రయించారు. తాను గతేడాద నవంబర్ 23న తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని.. ఈ మేరకు శాసనమండలి చైర్మన్‌కు లేఖ సమర్పించానని కోర్టుకు తెలిపారు. అయితే, దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదని హైకోర్టును ఆశ్రయించానన్నారు. చట్ట ప్రకారం తన రాజీనామాను ఆమోదించేలా ఆదేశించాలని కోరారు.. దీంతో అదే బాటలో మిగతా ఎమ్మెల్సీలు సైతం కోర్టుకు వెళ్లే పరిస్థితి కనిపిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత ఎమ్మెల్సీలు కర్రీ పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, మర్రి రాజశేఖర్, మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జాకీయాఖానం రాజీనామా చేశారు. అయితే ఈ రాజీనామాలను మండలి చైర్మన్ మోసేన్ రాజు ఆమోదించడం లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శాసనమండలిలో బలం ఉంది. ఏవైనా బిల్లులు వస్తే ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించాలని జగన్మోహన్ రెడ్డి భావించారు. అక్కడే కూటమి కొత్త ఎత్తుగడ వేసింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలకు రాజీనామా చేయించి.. వారి స్థానంలో కూటమి నేతలతో ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేయాలని చూసింది. తద్వారా శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెక్ చెప్పాలని భావించింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మండలి చైర్మన్ మోసేన్ రాజు దీనికి అడ్డుపడుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదం పొందితే.. మండలి మొత్తం కూటమి చేతుల్లోకి వెళ్లిపోతుందని భావించి.. ఆ రాజీనామాలను ఆమోదించకుండా పెండింగ్లో పెట్టారు. ఏడాదికాలంగా తొక్కి పెట్టారు. శాసనమండలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన బలం ఉంది. ఎన్నికల ఫలితాల తర్వాత 38 మంది వరకు ఎమ్మెల్సీల మద్దతు ఉండేది. తెలుగుదేశం పార్టీ ప్రాతినిధ్యం తక్కువ. ఇటువంటి పరిస్థితుల్లో చాలామంది ఎమ్మెల్సీలు వైసిపికి దూరమయ్యారు. తెలుగుదేశం పార్టీతో పాటు జనసేనకు దగ్గరయ్యారు. అటువంటివారు రాజీనామా చేసినా ఇంతవరకు ఆమోదానికి నోచుకోలేదు. కూటమితో ఒప్పందం చేసుకున్న చాలామంది ఎమ్మెల్సీలు తమ పదవులకు రాజీనామా చేశారు. అయితే ఆ రాజీనామా ఆమోదానికి నోచుకుని ఉంటే టిడిపి తో పాటు జనసేనలో చేరేవారు. కానీ వైసీపీకి చెందిన మండలి చైర్మన్ అడ్డుపడుతున్నారు. దీంతో పోతుల సునీత, కర్రీ పద్మశ్రీ, బల్లి కళ్యాణ్ చక్రవర్తి పొలిటికల్ డిఫెన్స్ లో ఉన్నారు. అటు మర్రి రాజశేఖర్ పరిస్థితి అలానే ఉంది. జయ మంగళం వెంకటరమణ మాత్రం జనసేనలో చేరారు. ఆయన టిడిపి నుంచి వైసీపీలో ఎన్నికలకు ముందు చేరారు. వైసిపి ఓడిపోవడంతో జనసేనలో చేరారు. తన రాజీనామాను ఆమోదించాలని తాజాగా ఆయన కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆయనకు అనుకూలంగా తీర్పు ఇస్తే మాత్రం.. మిగతావారు సైతం కోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది. చూడాలి మరి ఎలాంటి తీర్పు వస్తుందో?

# వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-అత్యవసర పరిస్థితి అయితేనే బయటకు రండి**

**-ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి**

**-మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్**



గత రెండు మూడు రోజులు కూరుస్తున్న ఆకస్మిక వర్షాల వల్ల అత్యవసర పరిస్థితి అయితేనే తప్ప ప్రజలు ఎవరు ఇంట్లో నుండి బయటకు రావద్దని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్ సూచించారు. ప్రజాక్రాంతి తో ఆయన మాట్లాడుతూ మంథని డివిజన్ లోనీ ప్రజలు ఈ కుండపోత వర్షాలలో ఆరోగ్యం జాగ్రత్త కాపాడుకోవాలని అన్నారు. డెంగ్యూ , మలేరియా, చికెన్ గున్యా, మెదడువాపు, ఫైలేరియా లాంటి వ్యాధులు దోమ కాటు వల్ల ప్రబలే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధులు ప్రబలకుండా ఉండడానికి దోమలు వ్యాప్తి చెందకుండా , అవి కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

ఇంటిలో నీరు నిల్వ కాకుండా చూసుకోవాలని, పనికిరాని పాత సామానులు ముఖ్యంగా టైర్లు, కొబ్బరి చిప్పలు, డబ్బాలు, సంచులు మొదలగునవి లేకుండా జాగ్రత్త పడాలన్నారు. దోమలు కుట్టకుండా, రాకుండా జాలితలుపులు, దోమ తెరలు, కాయిల్స్, ఆల్ ఔట్ లాంటివి వినియోగించుకోవాలన్నారు. ఈగలు రాకుండా తినే ఆహారంపై వాలకుండా చూసుకోవాలని, చిన్న పిల్లల చేతికి ఆహార పదార్థాలను ఇవ్వకుండా వాళ్ళు స్వయంగా తినేవరకు పర్యవేక్షలని లేదా స్వయంగా తినిపించాలన్నారు. ముఖ్యంగా స్వీట్స్, పానీపూరి , బేకరి ఐటమ్స్,టిఫిన్స్ ఇతర చిరుతిండ్లు,బయట ఆహార పదార్థాలను అస్సలు ఇవ్వకూడదని అన్నీ ఇంట్లో తాజాగా వండిన వంటకాలనే తినాలని ఆయన సూచించారు. తాజా కూరగాయలను పండ్లను బాగా శుభ్రపరచి వాడుకోవాలన్నారు. మాంసాహారంను కొన్నిరోజులు మానేయాలని,తాజా చేపలు కోడి గుడ్లు వాడుకోవచ్చాన్నారు. ముఖ్యంగా నీళ్లు 15 నిమిషాలు మరగబెట్టి చల్లార్చిన నీళ్లను లేదా ఇంట్లో ఉన్న కెంట్ లాంటి పరికరాలు లేదా నమ్మకమైన మినరల్ వాటర్ ప్లాంట్స్ నుండి తెచ్చిన నీరు వాడాలన్నారు. చెత్త చెదారం లేకుండా చూసుకోవాలని,పరిసరాలను పరిశుభ్రంగా

ఉంచుకోవాలని, గ్రామ పంచాయతీ వారి సేవలను ఎప్పటికప్పుడు ఉపయోగించుకోవాలన్నారు. ఆనారోగ్య సమస్యలు తలెత్తితే మొదటగా దగ్గర ఉన్న పిహెచ్సి డాక్టర్స్ ను సంప్రదించి, అవసరమైతేనే సంబంధిత వైద్య నిపుణులను సంప్రదించాలన్నారు. ఎక్కడ ఏ ప్రమాదం జరిగే అవకాశం ఉన్నా మొబైల్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్ లాంటి సోషల్ మీడియా ద్వారా మొదలు సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వలన్నారు. ప్రమాదానికి గురి అయ్యే అవకాశమున్న ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. పుకార్లను నమ్మవద్దని, పుకార్లను ప్రచారం చెయవద్దని. ఏ సమాచారాన్ని అయినా పక్కాగా సరైనదని ధృవీకరణ చేసుకున్నాకే న ఇతరులకు చెప్పాలని డీఎల్పీఓ సతీష్ కుమార్ తెలిపారు.

# ఓట్ చోరీ... సీట్ చోరీ...

**కరీంనగర్, తెలంగాణ దిశ :** వ్యవహరించిన తీరు హాట్ టాపిక్ అయ్యింది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ చేపట్టిన కాంగ్రెస్ జనహిత యాత్ర చొప్పదండిలో జరిగింది. యాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చిందని పార్టీ నేతలు కూడా ఖుషీగా ఉన్నారు. అంతా సాఫీగా సాగిందని హస్తం పార్టీ రాష్ట్ర నేతలు సంబరపడుతున్న టైంలో.. జీవన్‌రెడ్డి ఎపిసోడ్‌తో అంతా రివర్స్ అయినట్టు ఫీలవుతున్నారట. టూర్ ప్రోగ్రామ్‌లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నేతలు తాజా స్థితిగతులు ప్రతిపక్షాల పరిస్థితిని చెప్పగా.. జగిత్యాల నేతలు మాత్రం ఆత్మస్తుతి– పరనింద అన్నట్టుగా జీవన్‌రెడ్డిని పొగుడుతూ? మిగతా వాళ్ళను విమర్శిస్తూ మాట్లాడారు. వారిని సముదాయించి సమావేశాన్ని ముగించి బయటకువెళుతున్న టైంలో.. జీవన్‌రెడ్డి సహా జగిత్యాల కార్యకర్తలు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను రౌండప్ చేసి.. తమకు అన్యాయం జరిగిం దని నిలదీశారట. అక్కడితో ఆగకుండా.. మీరు ఓట్ చోరీ గురించి మాట్లాడుతున్నారు, జగిత్యాలలో అసలు సీట్ చోరీ జరిగిందనే మాటేంటని నిలదీయడంతో పీసీసీ అధ్యక్షుడు షాకైనట్టు సమాచారం. పక్కనే ఉన్న జీవన్‌రెడ్డి కూడా కార్యకర్తలను వారించాల్సిందిబోయి.. వారిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడారట. జెండాలు మోసిన మేము అన్యాయం అవుతున్నామని అనడంతో మరింత రెచ్చిపోయారు కార్యక ర్తలు.. ఈలోగా ఇతర నేతలు కలగజేసుకున్నా? అప్పటికే జరగాల్సింది జరిగిపోయింది? జీవన్‌రెడ్డి అనుచరుల సీట్ చోరీ వ్యాఖ్యలు ప్రతిపక్షా నికి ఆయుధంగా మారాయి. మీటింగ్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని టార్గెట్ చేసిన మహేష్ గౌడ్‌కు సొంత పార్టీ నేతల వల్ల సెల్ఫ్ గోల్ చేసుకున్నట్టయిందట. అటు బండి కూడా అదే కామెంట్‌ను బేస్ చేసుకుని పీసీసీ అధ్యక్షుడి మీద అటాక్ చేశారు. దీంతో తమ యాత్ర బాగా జరిగిందన్న సంతోషం లేకుండా చేశఆరంటూ.. జీవన్ రెడ్డి మీద రగిలిపోతున్నారట రాష్ట్ర కాంగ్రెస్ నేతలు. అయితే జీవన్ రెడ్డికి ఇలా సొంత పార్టీని ఇరుకున పెట్టడం కొత్తేమీ కాదు.. ఓ రెండు నెలలు మౌనంగా ఉండటం.. ఉన్నట్టుండి? ఒక్కసారిగా ఏదో బాంబు పేల్చడం కామన్‌గా మారిందట పెద్దాయనకు. ఈ మధ్య వీలుచిక్కిన ప్రతీసారీ తన అసంతృప్తిని వెళ్లగక్కుతూ.. నా ఉనికిని గుర్తించండి అన్నట్టుగా అధిష్టానానికి సంకేతాలు ఇస్తున్నారట. సూపర్ సీనియర్ నేతగా పేరున్న జీవన్‌రెడ్డే ఇప్పుడు పార్టీకి తట్టుకోలేని తలనొప్పిగా మారారని చెవులు కొరుక్కుంటున్నారట పార్టీ నాయకులు. అసలే పెద్దమనిషి అప్పట్లో ఎమ్మెల్సీ కాబట్టి పార్టీ నేతలు కూడా మొదట్లో సీరియస్‌గా తీసుకుని పెద్దలు జీవన్‌రెడ్డి గారు అంటూ బుజ్జగింపుల పర్వం స్టార్ట్ చేసి ఆయనకు ఏదో ఒక ప్రామిస్ చేసి కూల్ చేసేవారు. రాను రాను అదే అలవాటుగా మారిపోవడంతో.. కాంగ్రెస్ ముఖ్యులు కూడా లైట్ తీసుకుంటున్నట్టు సమాచారం. దీంతో బహిరంగంగానే ఆక్రోశాన్ని వెల్లగక్కుతున్నారన్న చర్చ జరుగు తోంది. అన్ని విషయాల్లోనూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కే ప్రాధాన్యత దక్కుతుండటంతో ఏం చేయాలంటూ.. దీర్ఘాలోచనలో పడ్డారట జీవన్‌రెడ్డి. అలా వచ్చిన ఆలోచనల నుంచే ఇలా రాష్ట్ర నేతలను ఇరుకున పెట్టాలనే ప్రణాళికలు అమలు చేస్తున్నారనే టాక్ వినిపిస్తోం ది జగిత్యాలలో. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ఫిరాయింపులపై ఓవైపు హాట్‌హాట్‌గా చర్చ సాగుతున్న తరుణంలో ఈ ఎపిసోడ్‌ఎటు దారితీ స్తుందనేది ఆసక్తికరంగా మారింది. అటులోకల్ బాడీస్ ఎన్నికలకు సిద్ధమవుతున్న క్రమంలో? నియోజకవర్గంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌పై అప్పర్ హ్యాండ్ సాధించేందుకు కూడా జీవన్‌రెడ్డి కొత్త ప్రణాళికలను సిద్దం చేసుకున్నారట. అందులో భాగంగానే సమావేశంలో దృష్టిని తనవైపు మళ్లించుకునేందుకు కార్యకర్తలను ఇలా ప్రయోగించినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. సమావేశానికి ఎమ్మెల్యే సంజయ్ దూరంగా ఉన్న విషయాన్ని అడ్వాంటేజ్‌గా తీసుకుని ప్రత్యర్థులకు హెచ్చరికలు పంపేందుకు? ఇటు పార్టీలో తనకు ఫాలోయింగ్ ఉందని చెప్పేందుకు ఈ వేదికను వాడుకున్నట్టు చెప్పుకుంటున్నారు. కానీ.. జీవన్‌రెడ్డి తీరుపై రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్, పీసీసీ ఛీఫ్ గుర్రుగా ఉన్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయట.. ఆయన జగిత్యాలలో రాజేసిన మంటలు చల్లార్చేందుకు పార్టీ పెద్దలు ఎలా వ్యవహరిస్తారనేది ఆసక్తిగా మారింది.

# ప్రజలు ఆర్టీసీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**– నూతన బస్సును జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే. – కొడవటంచ వరకు బస్సులో ప్రయాణం చేసిన ఎమ్మెల్యే..**




**జయశంకర్, తెలంగాణ దిశ :** ప్రజలు ఆర్టీసీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఉదయం భూపాలపల్లి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో భూపాలపల్లి – పరకాల(వయా మొరంచపల్లి, ఎస్ యం కొత్తపల్లి, ఒడితల, గోపాలపురం, కాకర్లపల్లి, కొడవటంచ, లింగాల, రేగొండ) సర్వీసును ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా

హాజరై ప్రారంభించారు. అనంతరం బస్సులో భూపాలపల్లి బస్టాండ్ నుండి మొరంచపల్లి, ఎస్ఎం కొత్తపల్లి, ఒడితల, గోపాలపురం, కాకర్లపల్లి, కొడవటంచ వరకు సాధారణ పౌరుడిలా ప్రయాణికులతో కలిసి ప్రయాణం చేశారు. ఎస్.యం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎలగొండ సమ్మక్క తో బస్సులో ప్రయాణం చేస్తూ సరదాగా ముచ్చటించారు. ఒడితల గ్రామానికి బస్సు చేరుకోగా మహిళలు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. బస్సు వద్ద గ్రామస్తులు కొబ్బరికాయలు కొట్టారు. గోపాలపురం, కాకర్లపల్లి, కొడవటంచ గ్రామాల్లో కూడా గ్రామస్తులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పారు. కాకర్లపల్లిలో వినాయకస్వామి మండపం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని టెంకాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ప్రయాణం అనంతరం ఎమ్మెల్యే కొడవటంచలో మీడియాతో మాట్లాడుతూ..

ప్రజలు ఆర్టీసీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహాలక్ష్మీ పథకం రాష్ట్రంలో విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ఉదయం టైమింగ్స్:6:30 గంటలకు భూపాలపల్లి బస్టాండ్ నుండి బస్సు బయలుదేరి పరకాలకు 8 గంటలకు

చేరుకుంటుంది. తిరుగుప్రయణంలో ఉదయం 8:15 గంటలకు పరకాల బస్టాండ్ నుండి బస్సు బయలుదేరి 10 గంటలకు భూపాలపల్లి బస్టాండ్ కు చేరుకుంటుంది. సాయంత్రం టైమింగ్స్: 5:15 గంటలకు భూపాలపల్లి బస్టాండ్ నుండి బస్సు బయలుదేరి 6:45 గంటలకు పరకాల చేరుకుంటుంది. 7:00 గంటలకు పరకాల బస్టాండ్ నుండి బస్సు బయలుదేరి 8:20 గంటలకు భూపాలపల్లి బస్టాండ్ కు చేరుకుంటుంది.

# కాకినాడ కూటమిలో కలకలం



**కాకినాడ,తెలంగాణ దిశ:** కాకినాడ రూరల్ టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి భర్త, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిల్లి సత్యనారాయణమూర్తి తన పదవికి రాజీనామా చేయడం సంచలనంగా మారింది. మీడియా సమావేశంలో ఆయన లేవనెత్తిన పలు అంశాలు చర్చకు దారితీశాయి. టీడీపీ నాయకులకు ప్రాధాన్యత నివ్వడం లేదని ఆయన ఆవేదన వెళ్లగక్కారు. అయితే కాకినాడ జిల్లాలోని కూటమిలో కుంపటి నివురు గప్పిన నిప్పులా రాజుకుంటుం దని చర్చ సాగుతోంది.ఇప్పటికే జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలోను ద్వితీయ శ్రేణి నాయకత్వం అసంతృప్తి వ్యక్తం చేశారు. తాజాగా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదంటూ టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఆరోపించటంపై కాకినాడ జిల్లాలో కూటమి ఐక్యతపై అనుమానాలు వ్యక్తం అవుతున్నా యి. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో టీడీపీకు అత్యంత విశ్వసనీ యమైన దంపతులుగా కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, ఆమె భర్త పిల్లి సత్యనారాయణమూర్తికి పేరు ఉంది. ఎమ్మెల్యేగా అనంతలక్ష్మి ఉన్నప్పటికీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా ఆమె భర్త సత్యనారాయణమూర్తి వ్యవహరిస్తుంటారు. 1999 అప్పటి సంపర నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా పోటీచేసి అనంతలక్ష్మి గెలిచారు. ఆ తరువాత నియోజకవ ర్గాల పునర్విభజన తరువాత కాకినాడ రూరల్ నియోజకవర్గ బాధ్యతలు చూస్తున్న ఈ దంపతులు టీడీపీకు అత్యంత విశ్వసనీయమైన నాయకులుగా గుర్తింపు పొందారు.. ఆ తరువాత 2014లో టీడీపీ తరపున కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థి మాజీ మంత్రి చెల్లుబో యిన వేణుపై పోటీచేసి 9 వేలకుపైగా మెజార్టీ పొంది విజయం సాధించారు. 2019లో కూడా పిల్లి అనంతలక్ష్మికే ప్రాధాన్యత ఇచ్చి కాకినాడరూరల్ టీడీపీ సేటుఇచ్చి పోటీలో దింపింది. అయితే మాజీ మంత్రి కురసాల కన్నబాబు విజయం సాధించారు..ఆ తరువాత కాకినాడ రూరల్ నియోజకవర్గాల సమన్వయ కర్తలుగా కీలక బాధ్యతలు స్వీకరించిన పిల్లి దంపతులకు 2024లో మాత్రం తీవ్ర నిరాశే ఎదురయ్యింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడిన నేపథ్యంలో కాకినాడరూరల్ జనసేన పార్టీక కేటాయించడంతో పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణమూర్తిల అనుచరులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కాకినాడలోని వీరి నివాసం వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.. అధిష్టానం పిలుపుతో ఉన్నఫళంగా అమరావతి వెళ్లిన దంపతులు చివరకు బుజ్జగింపుతో వెనక్కి తగ్గి జనసేన పార్టీ అభ్యర్థి పంతం నానాజీ గెలుపునకు పనిచేశారు.. కాకినాడ రూరల్ టీడీపీ కో– ఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మితో కలిసి పిల్లి సత్యనారాయణమూర్తి ప్రకటించారు. తెలుగుదేశం పార్టీకి సముచిత స్థానం కల్పించడంలో పార్టీ విఫలమైందని జనసేనకు చెందిన ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వర రావు (నానాజీ) పథకాలలో టీడీపీకి ఇవ్వవలసిన 50శాతం వాటాను ఇవ్వకుండా చేస్తున్నారని దానివల్ల కార్యకర్తలకు ఏ విధమైన న్యాయం చేయలేకపోతున్నాననే మనస్థాపనతో టీడీపీ ఇచ్చిన కో– ఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నానని సత్యనారాయణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు.. గడిచిన 14 నెలలలో గెలిచిన ఎమ్మెల్యే నానాజీ కనీసం తమ వంక కూడా చూడకపోగా టీడీపీ కార్యకర్తలను, నాయకులను కానీ పట్టించుకునే పరిస్థితి కూడా లేదని పిల్లి ఆవేదన వ్యక్తం చేశారు. తమ కార్యకర్తలకు ఏ విధమైన న్యాయం చేయలేకపోతున్నానే బాధతో రూరల్ కో– ఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. నియోజకవర్గ అబ్జర్వర్‌గా ఉన్న రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఏకపక్ష నిర్ణయాలతో గ్రూపు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. కోకో ఆర్డినేటర్గా ఉన్న కటకంశెట్టి సత్య ప్రభాకర్ (బాబీ) రూరల్ నియోజకవర్గం పార్టీలో విభేదాలు తీసుకొచ్చారని అన్నారు. తనను రాజకీయంగా ఎదగడానికి లేకుండా ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. తప్పుడు రాజకీయాలను నిలువరించవలసిన స్థానంలో ఉన్న అబ్జర్వర్ కుడిపూడి గ్రూపు రాజకీయాలకు పాల్పడుతున్నారని పిల్లి ఆరోపించారు. తాను 40 ఏళ్ల క్రితం పార్టీలో చేరానని నేటికీ అదే పార్టీలో ఉన్నానని చెప్పారు. తాను చనిపోయిన తర్వాత కూడా టీడీపీజెండా తనపై కప్పి శ్మశానానికి తీసుకెళ్లడమే తన చివరి కోరికనిఆవేదనవ్యక్తం చేశారు. పిల్లి సత్యనారాయణమూర్తి తన పదవికి రాజీనామావ్యవహారంపైటిడిపిఅధిష్టానం దృష్టి సారించింది. మున్సిపల్ శాఖమంత్రి నారాయణ ఆదేశాల మేరకు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ పిల్లి సత్యనారాయణ లక్ష్మీ దంపతులను కలిసి చర్చించారు.. త్వరలోనే అన్ని సర్దుకుంటాయని ధీమా వ్యక్తం చేశారు..

## మూషికం చెవిలో చెబితే...

# అనుకున్న పని గ్యారంటీ

ముంబై, : కష్టాలను తొలగించే దేవుడిగా వినాయకుడికి పేరు ఉంది. అందువల్లే ఆయనను విఘ్న అధిపతి అంటారు. వినాయకుడికి కష్టాలను తొలగించడం మాత్రమే కాదు.. వరాలు ఇవ్వడం కూడా తెలుసు. అలాంటి వరాలు ఇచ్చే గణపతుల్లో.. ఈ స్వామివారు ఫేమస్..ముంబైలో సిద్ధి వినాయకుడికి సంతాన ప్రదాతగా పేరుంది.. సిద్ధి వినాయకుడి ఆలయాన్ని 1801 సంవత్సరంలో నిర్మించారు. ఈ ఆలయానికి నాడు ద్యూబాయ్ పటేల్ ఆర్థిక సహకారం అందించారు.. లక్ష్మణ్ విఠు పాటిల్ అనే కాంట్రాక్టర్ నిర్మాణంలో పాలుపంచుకున్నా. పాటిల్ కు సంతానం లేకపోవడంతో.. తనలాంటి బాధ ఇతర మహిళలు పడకూడదని ఈ గణపతి ఆలయాన్ని నిర్మించారు. స్వామివారి దర్శనానికి వచ్చే మహిళలకు సంతాన ప్రాప్తి కలిగించాలని ఆమె అప్పట్లో ఈ ఆలయాన్ని నిర్మించారు. ఆమె చేసిన పూజల వల్ల అనేక మంది సంతానం లేని మహిళలకు ఆ ప్రాప్తి కలిగింది..సంతానం లేని మహిళలు ఈ ఆలయాన్ని ఎక్కువగా దర్శించుకుంటూ ఉంటారు. ఇక్కడ కొలువై ఉన్న స్వామివారిని సవసచ గణపతి అని పిలుస్తుంటారు. కోరిన కోరికలు తీరుస్తాడని దాని అర్థం. ఇక్కడ స్వామి వారు సిద్ధి, బుద్ధి సమేతంగా ఉంటారు. స్వామివారికి పై చేతిలో గొడ్డలి.. ఇంకొక చేతిలో తామర పువ్వు ఉంటాయి. ఇక కింది చేతుల్లో అయితే జపమాల.. లడ్డు కనిపిస్తుంటాయి. ఈ ఆలయానికి ప్రతి ఏడాది 125 కోట్ల ఆదాయం వస్తూ ఉంటుంది. బంగారం, ఇతర కార్యదైనా వస్తువులు కూడా విపరీతంగా వస్తూ ఉంటాయి. చిత్ర పరిశ్రమ చెందిన వారంతా స్వామి వారిని దర్శించుకుంటారు.. ఇక్కడ స్వామి వారు విచిత్రంగా ఉంటారు. సాధారణంగా గణపతి విగ్రహాలకు తొండం ఎడమవైపునకు తిరిగి ఉంటుంది. ఇక్కడ మాత్రం కుడివైపు ఉంటుంది. స్వామివారి విగ్రహం ఎదుట వెండితో తయారుచేసిన మూషికం ఉంటుంది. భక్తులు తమ కోరికలను ఆ మూషికం చెవిలో చెబితే తీరుతాయని నమ్మకం. గణపతి నవరాత్రి ఉత్సవాల సమయంలో ఈ ఆలయం భక్తులతో కిటికిటలాడుతూ ఉంటుంది.

# వినాయకుని కృపతో అందరూ బాగుండాలి

-రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

-గాంధీచౌక్ లో నెలకొల్పిన వినాయకుడిని దర్శించుకున్న మంత్రి





**మంథని, తెలంగాణ దిశ :** విఘ్నాలు తొలగించే వినాయకుని కృపతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. మంథని పట్టణంలోని గాంధీచౌక్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని ఆయన దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయకుని తో విఘ్నాలు తొలగి అందరూ సంతోషంగా ఉండాలని ఆయన కోరారు. ఈ పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని ఇదే సంతోషంతో నిమజ్జనం కార్యక్రమం కూడా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి సభ్యులు మంత్రి శ్రీధర్ బాబును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాంధీ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కొమురోజు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల రామ్ కుమార్, మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఓడ్నాల ప్రవల్లిక, మాజీ కౌన్సిలర్ వికే రవి, ఉత్సవ సమితి సభ్యులు గుడిమళ్ల కుమార్, కొమురోజు మధుకర్, రేపాల రమేష్, బండారి రాజేశం, కొమురోజు సుమన్, పురోహితుడు మంథని రవి, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దారెడ్డికి సుప్రీంలో ఊరట

## సొంత నియోజకవర్గానికి వెళ్లేందుకు అనుమతి




న్యూఢిల్లీ, :వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి భారీ ఊరట లభించింది. పెద్దారెడ్డి తాడిపత్రి ఎంట్రీకి సుప్రీంకోర్టు అనుమతించింది. తనను తాడిపత్రిలోకి రాకుండా అడ్డుకుంటున్నారంటూ సుప్రీంకోర్టును మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆశ్రయించారు.. దానిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. ఏపీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది.. అయితే, తన సొంత నియోజకవర్గంలోకి అనుమతించకుండా టీడీపీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు పిటిషనర్ తరపు న్యాయవాదులు సిద్ధార్థ దవే, పి .సుధాకర్ రెడ్డి , అల్లంకి రమేష్.. అయితే, నియోజకవర్గంలోకి వెళ్లకుండా మిమ్మల్ని ఎవరు ఆపుతారు? అని ప్రశ్నించింది సుప్రీంకోర్టు.. అవసరమైతే ప్రైవేట్ సెక్యూరిటీ పెట్టుకోవాలని సూచించింది.. ఇదే సమయంలో తాడిపత్రికి వెళ్లేందుకు కేతిరెడ్డి పెద్దారెడ్డికి సెక్యూరిటీ– ఇవ్వాలని పోలీసులను ఆదేశించింది సుప్రీంకోర్టు.. ఇక, పోలీసు సెక్యూరిటీ– అవసరమైన ఖర్చు భరించేందుకు అంగీకరించారు పెద్దారెడ్డి తరపు న్యాయవాదులు..

# మార్కెట్ యార్డ్ కొరకు కలెక్టర్ ను కలిసిన ఏఎంసీ చైర్మన్



**కమాన్ పూర్, తెలంగాణ దిశ :** కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కొరకు భూమి మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ను కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిశారు.. జిల్లా కలెక్టరేట్లోమర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కమాన్ పూర్ మండల పరిధిలోని జూలపల్లి గ్రామపంచాయతీ పరిధి జల్లిపల్లి లో 41 సర్వే నెంబరు నందు ఉన్నటువంటి ఐదు ఎకరాల 30 గుంటల స్థలంలో 20 గుంటలు స్మశాన వాటికపోగా ఐదు ఎకరాల స్థలాన్ని జూలపల్లి గ్రామానికి చెందిన వరి కొనుగోలు కేంద్రాన్ని వాడుకోవం జరుగుతుంది. ప్రస్తుత భూమిని 20 సంవత్సరాల నుండి సింగరేణి ఖాళీగా ఉంచడం వలన అట్టి భూమి గ్రామపంచా యతీ పరిధిలో ఖాళీగా ఉంటోంది. దీంతో ఆ యొక్క భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి కేటాయించవలసిందిగా ఏఎంసీ చైర్మన్ మంత్రి శ్రీధర్ బాబును కోరగా ఆయన ఆదేశానుసారం జిల్లా కలెక్టర్కు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని సింగరేణి అధికారులతో చర్చించి వ్యవసాయ మార్కెట్ కమిటీకి కేటాయించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకు లు నాగారం మాజీ సర్పంచ్ సాగి శ్రీధర్ రావు, బాత్రపు శంకర్, చొప్పరి శేఖర్, కామెరా నరేష్ తదితరులు ఉన్నారు.

## టిటిడిలో సస్పెన్షన్ చేసిన దళిత ఉద్యోగులను..

# మళ్లీ విధుల్లోకి తీసుకోవాలి

## సిఎం చంద్రబాబుకు వి.శ్రీనివాసరావు లేఖ




**అమరావతి, తెలంగాణ దిశ :** తిరుమల తిరుపతి దేవస్థానంలో అక్రమంగా 8 మంది దళిత ఉద్యోగుల సస్పెన్షన్ రద్దు చేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ %౽% సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబుకి లేఖ రాశారు. తిరుమల %–% తిరుపతి దేవస్థానంలో 30 ఏళ్ల నుంచి పని చేస్తున్న 8 మంది షెడ్యూల్డు కులాలకు చెందిన ఉద్యోగులను ఇటీవల సస్పెండ్ చేశారని పేర్కొన్నారు. టిటిడి ఒక ధార్మిక సంస్థ అని, దేవుని దృష్టిలో ప్రజలందరూ సమానమేననీ, టిటిడి చర్య పూర్తిగా రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమైనది అని చెప్పారు. హిందూ మతేతర ప్రార్ధనా కార్యక్రమాలలో పాల్గొన్నారనే పేరిట వీరిపై చర్యలు తీసుకున్నారని తెలిపారు. 2007కు ముందు వీరు టిటిడి ఉద్యోగాలలో నియమించబడ్డారని, ఆ నాటికి ఇతర మతస్తులకు కూడా టిటిడి ఉద్యోగాలలో అర్హత ఉన్నదని గుర్తు చేశారు. గత వంద సంవత్సరాలుగా దేవాలయ నిర్వహణలో వివిధ డిపార్ట్‌మెంట్‌లలో అన్ని కులాలకు చెందిన వేలాదిమంది ఉద్యోగులు నియమించబడుతున్నారని, కొందరు కారుణ్య నియామకాల ద్వారా నియమించబడ్డారని తెలిపారు. అన్యమతస్థుల పేరిట కొంత మందిని సస్పెండ్ చేయడం సరైంది కాదు అని, టిటిడి సాంప్రదాయానికి భిన్నమైనది అని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. 2007 తరువాత హిందువులు మాత్రమే టిటిడిలో ఉద్యోగాలకు అర్హులని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, అప్పటి నుంచి ఇతర మతస్తులను ఉద్యోగాలలోకి తీసుకోవటం లేదు అని చెప్పారు. తొలగించబడిన ఉద్యోగులు కొందరు రెండు, మూడు ఏళ్లలో పదవీ విరమణ కూడా చేయనున్నారని వివరించారు. గత 30 ఏళ్లకు పైగా టిటిడి, యాత్రికుల సేవలో వీరు ఉన్నారనీ, సంస్థ పట్ల నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ సస్పెండ్ చేయడం సరైంది కాదు అని చెప్పారు. టిటిడిలో పని చేస్తున్న 29 మంది ఇతర మతస్తులను రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఉద్యోగాలలోకి తీసుకోవాలని, గతంలో టిటిడి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్ధించగా, సాంకేతిక కారణాలతో ఈ విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించి టిటిడి పరిధిలోని విద్యాలయాలు, ఆసుపత్రులు, ఇంజనీరింగ్ వంటి సెక్షన్లలో పని చేయించుకోవాలని సూచించిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 24, 2025న మెమో నెం.1743960/337/2022 దేవాదాయ శాఖ 3 ద్వారా పై ఉత్తర్వులను జారీ చేశారని తెలిపారు. 29 మంది హిందూయేతరులను గతంలో తొలగించాలని టిటిడి యాజమాన్యం నిర్ణయించినపుడు హైకోర్టు మందలించి నిలుపుదల చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం టిటిడి యాజమాన్యం వ్యవహరించిన తీరు హక్కుల ఉల్లంఘనగా కనిపిస్తున్నదన్నారు. ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాల్సిన టిటిడి యాజమాన్యం మతం పేరుతో విభజన తీసుకురావడం అన్యాయం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో తమరు (చంద్రబాబు) జోక్యం చేసుకుని, ఎనిమిది కుటుంబాలను ఆదుకోవాలని, సస్పెన్షన్ ఎత్తి వేసి వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

## ప్రమాద సంఘటనలలో మృతి చెందిన కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు

# హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ప్రమాద భీమా వర్తింప చేయాలి

## ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో సింగరేణి అధికారులకు వినతి పత్రాలు అందజేత



భద్రాద్రి: ఇటీవల మణుగూరులో జరిగిన ప్రమాద సంఘటనలలో మృతి చెందిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక కుటుంబాలకు సంబంధిత బ్యాంకు నుండి ప్రమాద బీమా ఇప్పించాలని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ సాయంత్రం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా పర్సనల్ డిపార్ట్ మెంటు అధికారులు తిరుపతి ,సింగు శ్రీనివాసరావు కివినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షు యస్. డి. నా సర్ పాషా మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా కూనవరం సివిక్ లో పనిచేస్తూ ఈ సంవత్సరం జూన్ పద్నాల్గవ తేదీ డ్యూటీ అనంతరం తనకున్న చిన్నపాటి పోడు వ్యవసాయం పర్యవేక్షణకు వెళుతూ రేగులగండి సమీపంలో దురదృష్టవశాత్తు పిడుగుపాటుతో కుంజా జగన్ (46) (ఆదివాసి) చనిపోయాడు. అతనికి భార్య గౌరీ నలుగురు సంతానం నిరుపేద కుటుంబం అదేవిధంగా జూలై పదవ తేదీ రాత్రి బి టి పి ఎస్ రోడ్డులో రామానుజవరం వద్ద జరిగిన ద్విచక్ర వాహనాల ప్రమాదంలో దుర్గా ఓ బి కంపెనీలో ఓసి –2 బ్లాస్టింగ్ విభాగం సూపర్వైజర్ గా పని చేస్తున్న స్థానికుడు కూచిపూడి వీరభద్రం (39) చనిపోయాడు ఇతనికి భార్య రేఖ ఇద్దరు అమ్మాయిలు ఇవి రెండూ కూడా బాధాకర ప్రమాదకర సంఘటనలు వీరీ ఇరువురి మరణాలతో వారి సంపాదన పైనే ఆధారపడి జీవిస్తున్న రెండు కుటుంబాలు అనాధలుగా మిగిలిపోయాయి దిక్కు తోచని స్థితి వీరిది అయితే సింగరేణి సిఎండి ఎన్. బలరాం (ఐఆర్ఎస్) చొరవతో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ప్రమాద బీమా పథకం వర్తింపు (స్కీమ్) హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ తో చేసుకున్న ఒప్పందం ఆ బ్యాంక్ వారి నిబంధనల ప్రకారం బ్యాంకు ఖాతాదారులుగా వీరి ఇద్దరి కుటుంబాలు అర్హులు దయచేసి ఏరియా యాజమాన్యం చొరవ తీసుకొని పైన తెలిపిన రెండు కుటుంబాలకు ప్రమాద బీమా వర్తించడంతోపాటు వారి కుటుంబాలకు ఆసరా కల్పించే విధంగా తగు చర్యలు చేపట్టవలసిందిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు అంగోత్ మంగీలాల్, ఎం మాధవ, కారం భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలు



గత కొంతకాలంగా పలు రాష్ట్రాల్లో అనూహ్యంగా భారీ వర్షాలు పడి, జన జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. గంటల వ్యవధిలోనే అత్యధిక వర్షపాతం నమోదై, ఆకస్మిక వరదలు ముంచెత్తుతున్నాయి. వాగులూ వరకలూ, నదీనదాలూ ఉప్పొంగి, తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, హర్యానా, జమ్మూ కాశ్మీర్, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో అధిక వర్షాలు నమోదయ్యాయి. పెద్దఎత్తున ఆస్తినష్టం, ప్రాణనష్టం సంభవించాయి. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్‌లలో ఏటవాలు భూభాగాల్లోని నిర్మాణాలూ, నివాసాలూ చూస్తుండగానే జల ప్రవాహంలో కొట్టుకుపోయాయి. ఉత్తరాఖండ్‌లోని ధారావి పట్టణం చాలా భాగం ఉనికిలో లేకుండా పోయింది. జమ్మూ కాశ్మీర్లో కొండ చరియలు విరిగిపడి, 32 మంది వరకూ వైష్ణోదేవి యాత్రికులు దుర్మరణం చెందారు. గడిచిన 40 రోజుల్లో దేశం మొత్తమ్మీద భారీ వర్షాలూ, వరదలు కారణంగా సుమారు వెయ్యి మంది ప్రాణాలు కోల్పోయారు. రహదారులు, వంతెనలు, భవనాలు, పంటలూ అస్తవ్యస్తమయ్యాయి. వేల కోట్ల ఆస్తినష్టం జరిగింది.

ప్రతి ఏటా వర్షాలూ వరదలూ రావడం సాధారణమే అయినప్పటికీ– వాతావరణంలో ఇంత అపసవ్యత, అస్తవ్యస్తత ఎందుకు సంభవిస్తోంది? కురిస్తే అధిక వర్షం, లేకుంటే ఉష్ణతాపం ఎందుకు సర్వ సాధారణ దృశ్యంగా మారిపోతోంది? ఇలాంటి అంశాలను శాస్త్రీయంగా కనుక్కొని, పరిష్కార మార్గాలను అన్వేషించాలి. అంతర్జాతీయ వాతావరణ నిపుణుల అధ్యయనం ప్రకారం %% పర్యావరణ రక్షణ వ్యవస్థలు కొన్ని దశాబ్దాలుగా దారుణంగా దెబ్బతిన్నాయి. దాని ఫలితమే వాతావరణంలో ఇంత అస్తవ్యస్తత. అంచనాకు అందని అతి, అనావృష్టుల వైపరీత్యం! దక్షిణాసియా దేశాలైన చైనా, భారత్, పాకిస్తాన్‌లో మునుపెన్నడూ లేని విధంగా ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయి. ఒకే ప్రాంతంలో క్లౌడ్ బరస్ట్ సంభవించి, అధిక వర్షపాతం నమోదవ్వడంబీ ఆకస్మిక వరదలు ముంచెత్తటం కనిపిస్తోంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా మాన్సూన్ టర్ఫ్ (రుతుపవన పీడన రేఖ) నెమ్మదిగా దక్షిణ దిశగా కదలటమే దీనికి కారణమని వాతావరణ శాస్త్రవేత్తల పరిశీలన. తీవ్రంగా ఎండలు కాయడం, ఆ వెంటనే అధిక పీడనం ఏర్పడి భారీ వర్షపాతం సంభవించటం సాధారణ ప్రక్రియగా మారిపోయిందని చెబుతున్నారు. అడవుల నరికివేత, ఉష్ణోగ్రతల పెరుగుదల పర్యవసానంగా నియంత్రణలో లేని అస్థిరమైన వాతావరణం ఏర్పడుతుందని వివరిస్తున్నారు. పర్యావరణ సమతుల్యతను పునరుద్ధరించటం, పరిరక్షించటం మాత్రమే ఈ సమస్య పరిష్కారానికి ఏకైక మార్గం. అభివృద్ధి, ఆధునీకరణ పేరిట అధిక లాభాలను గుంజుకోవటానికి అడవుల మీద, ప్రకృతి వనరుల మీదా కార్పొరేట్లు చాలా కాలంగా కన్నేశారు. వారికి అనుగుణంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పర్యావరణానికి హాని చేసే విధంగా అటు గిరి అడవులను, ఇటు మడ అడవులను పెట్టుబడిదారులకు అప్పగించే విధానాలను అవలంబిస్తున్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో వందలాది విద్యుత్ ప్రాజెక్టులు, విలాస రిసార్టులూ నదీ ప్రవాహ మార్గాలపై నిర్మితమయ్యాయి. బాక్సైట్, లేటరైట్ తవ్వకాల పేరిట దట్టమైన అడవులను కార్పొరేట్ల పరం చేయటానికి పాలకులు చట్టాలకు పాతరేసి మరీ తలుపులు తెరుస్తున్నారు. అడవులను, నదులను, ప్రకృతి వనరులను చిన్నాభిన్నం చేసే విధ్వంసక విధానాలనే అభివృద్ధి నమూనాలుగా బొంకుతూ, అడ్డొచ్చిన రైతులపై, గిరిజనులపై, ప్రజాసంఘాలపై నిర్బంధకాండ సాగిస్తున్నారు. ప్రకృతిలోని చెట్టూ చేమా, నింగీ నేలా, ఏరూ నీరూ భూమ్మీద నివసించే అందరివీ. వాటిని ఏ కొందరికో విచక్షణా రహితంగా ధారాదత్తం చేస్తే సహజ రక్షిత వ్యవస్థలు నాశనమవుతాయి. ప్రకృతి వైపరీత్యాలు ముంచుకొస్తాయి.

కాబట్టి, పాలకులు ప్రజలను, ప్రకృతిని పరిగణనలోకి తీసుకొని, విధానాలను రూపొందించాలి. సమగ్రమైన పర్యావరణ పరిరక్షణ విధానాన్ని రూపొందించి, కచ్చితంగా అమలు చేయాలి. నివాసాలు నీట మునిగితే, ప్రజలు ప్రాణాలు కోల్పోతే– అదేదో దైవలీల అని, పాప ప్రక్షాళన అని ఉత్తరాఖండ్ మంత్రి ఒకరు క్రూర పరిహాసం చేశారు. కార్పొరేట్లు ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తుంటే–ఆ నిజాన్ని గ్రహించకుండా మతవాదులు ప్రజలను కర్మ సిద్ధాంతాల్లో ముంచెత్తుతారు. వీరిద్దరి బంధమే ప్రజలకు, పర్యావరణానికి పెను ప్రమాదమన్న నిజాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలి.

## బోడ కాకర సాగు చేస్తోన్న గిరిజన రైతు..

### ఆర్థిక సాయం కోసం ఎదురుచూపు



ఏన్కూర్: గిరిజన రైతులకు ప్రభుత్వం అందిస్తే ఏమైనా సాధించవచ్చు అని అంటున్నారు. మండల పరిధిలోని కేసుపల్లి గ్రామానికి చెందిన చత్రియ కృష్ణ, అందరూ సాగు చేసే పత్తి, మిర్చి, మొక్కజొన్న, సాగు కాకుండా మార్కెట్లో డిమాండ్ ఉన్న బోడ కాకర సాగును ఎకరం తో మొదలుపెట్టి నేడు అంచెలంచెలుగా స్వశక్తితో మూడు ఎకరాలు సాగు చేసి లాభసాటిగా నిలిచాడు. భార్యాభర్తలు ఇద్దరూ నిత్యం బోడ కాకర సాగును కంటికి రెప్పల చూసుకుంటూ పంట చేతికి వచ్చే వరకు వివిధ రకాల మందులను పిచికారి చేస్తూ మార్కెట్‌కు బోడ కాకరను సప్లై చేస్తున్నారు. ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడే బోడ కాకర సాగు రైతులు చాలా అరుదుగా సాగు చేస్తుంటారు. తాను ఎందుకు చేయకూడదు అనే ఆలోచనతో గిరిజన రైతు చత్రియ కృష్ణ ఎకరం సాగుతో మొదలుపెట్టి నేడు మూడు ఎకరాలు సాగు వరకు చేసి లాభసాటిగా నిలిచాడు. మార్కెట్లో కేజీ బోడ కాకర వంద రూపాయలు అమ్మకం జరిపి. లాభాల బాటలో నిలిచాడు. ఐదు నెలల పంట కాలంలో మూడు ఎకరాలు సాగు చేస్తే ఖర్చులు పోను సుమారు 8 నుంచి 9 లక్షల రూపాయల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. ప్రభుత్వం గిరిజన అభివృద్ధి శాఖ ద్వారా మా లాంటి రైతులకు ప్రోత్సహిస్తే ముందుకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నామని రైతు చత్రియ కృష్ణ తెలిపారు. ఇప్పటికైనా ఐటీడీఏ పీవో స్పందించి బోడ కాకర సాగు చేస్తున్న చత్రియ కృష్ణకు పోల్స్ పొలం చుట్టూ ఫెన్సింగ్ ఇతర సామాగ్రిని ప్రభుత్వం అందజేస్తే ఆర్థికంగా గిరిజన రైతుల పరిస్థితి మెరుగయ్యే అవకాశం ఉందని పలువురు రైతులు కోరుతున్నారు.

# ప్రజాస్వామ్యానికి ప్రమాదం 130వ రాజ్యాంగ సవరణ

పార్లమెంట్ సమావేశాల్లో పహల్గాం ఉగ్ర దాడి, ట్రంప్ సుంకాల పెంపు, ఉపరాష్ట్రపతి ఆకస్మిక రాజీనామా, ముఖ్యంగా బీహార్‌లో 65 లక్షల మంది ఓటర్ల తొలగింపు వంటి కీలక అంశాలు మోడీ ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టాయి. కేంద్ర పాలకులు జవాబు చెప్పుకోవలసి వచ్చింది. ప్రతిపక్షాల విమర్శలకు ప్రజల్లో వస్తున్న సానుకూలతలను గమనించిన ప్రభుత్వం ఆగస్టు 12నే ఉభయ సభలను నిరవధికంగా వాయిదా వేయాలనుకున్నది. ఆ తర్వాత ఏం జరిగిందో గానీ, ఆగస్టు 20 వరకు సమావేశాలను కొనసాగించారు. పార్లమెంటు వాయిదా పడటానికి ఒక రోజు ముందు 19వ తేది రాత్రి బాగా పొద్దుపోయిన తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఎజెండాలో లేని 130వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. 'ప్రజా ప్రయోజనాలు, సంక్షేమం, సుపరిపాలన' పేరుతో ఈ బిల్లును ప్రతిపాదించారు. దీని ప్రకారం కనీసం ఐదు సంవత్సరాల శిక్ష విధించదగిన విషయాలలో 30 రోజుల పాటు జైలులో ఉన్న ముఖ్యమంత్రులు, మంత్రులు, ప్రధానమంత్రి ఆ పదవుల నుండి తొలగించబడతారు. ఈ సవరణ చట్టంగా మారాలంటే పార్లమెంటులో 2/3 వంతు ఆమోదం అవసరం. లోక్‌సభలో బిజెపి కి సాధారణ మెజారిటీ కూడా లేదు. ఈ ప్రతిపాదనను చట్టంగా మార్చడానికి ఎన్‌డిఏ కూటమి పార్టీలతో పాటు ప్రతిపక్షాల నుండి కొందరి మద్దతు పొందాలి. బిల్లు ఆమోదం అవుతుందా కాదా అన్నది పక్కన బెడితే ప్రతిపక్షాల నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరచేందుకు, దేశ ఫెడరల్ వ్యవస్థను దెబ్బ తీసేందుకు ఈ బిల్లు తెస్తున్నారని ప్రతిపక్షాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. వారు నేరగాళ్ళు, అవినీతిపరులు కాబట్టి ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నారని దేశ ప్రధాని, కేంద్ర హోంమంత్రి, వారి అనుంగ మీడియా ప్రతిపక్షాలపై ఎదురు దాడికి దిగాయి.

ఎదుటి వారికే నీతులు: గత పదకొండు సంవత్సరాలుగా ప్రజాస్వామ్యానికి గోతులు తవ్వుతున్నవారే దేశానికి నీతులు చెబుతున్నారు. ఈ కాలంలో జాతీయ ఎన్నికల కమిషన్ ఎన్నడూ లేనంతగా అప్రదిష్టపాలయింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్, సిబిఐ, ఆదాయ పన్ను శాఖల దుర్వినియోగం, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలో గవర్నర్ల తీరు, సార్వజనీన ఓటు హక్కు, పౌరసత్వం, పౌర స్వేచ్ఛ, చట్టసభల నిర్వహణ ఇలా ఒకటేమిటి అన్ని ప్రజాస్వామ్య విలువలకు పాతరేస్తున్నారు. ప్రతిపక్షాలను, వాటి నేతలను తీవ్రంగా దెబ్బ తీయడం కోసం తెచ్చిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లుకు నేరమయ, అవినీతి అడ్డుకట్ట అనేది ఒక ముసుగు మాత్రమే. రాజకీయాల్లో నేరగాళ్ళను, అవినీతిపరులను అరికట్టాలంటే అందరికంటే ముందుగా అత్యధిక మంది బిజెపి ఎంపీ, ఎమ్మెల్యేలను అరెస్టు చేయాల్సి వుంటుంది. ఎందుకంటే ప్రస్తుత పార్లమెంట్ సభ్యుల్లో 63 మంది బిజెపి ఎంపీలు తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో వున్నట్లు వారి అఫిడవిట్‌లలో పేర్కొన్నారు. ఇందులో అత్యధికం అంటే 34 మంది ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారే. అలాగే దేశంలో 1,200 మంది ఎమ్మెల్యేలు ఐదు సంవత్సరాల కంటే ఎక్కువ జైలు శిక్ష పడే కేసుల్లో ఉన్నారు. ఇందులో కూడా ఉత్తరప్రదేశ్‌దే అగ్రస్థానం. ఆ రాష్ట్ర ఎమ్మెల్యేలలో 154 మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు వున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి కీలక మద్దతుదారులుగా వున్న తెలుగుదేశం ఎమ్మెల్యేలలో 61 శాతం మంది కేసుల్లో వున్నారు. తన నలుపు తాను కానక లోకానికి నీతులు చెబుతున్నారు.

ప్రతిపక్షాలపై దాడి: పదకొండు సంవత్సరాల బిజెపి పాలనలో 11 రాష్ట్రాల్లో ఎన్నికల్లో గెలిచినా ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను కొనడం లేదా కేసులను చూపి బెదిరించడం ద్వారానే అధికారాన్ని హస్తగతం చేసుకున్నది. ఈ కాలంలో కేంద్ర సంస్థలు ప్రతిపక్ష పార్టీల నేతలను వెంటాడుతూనే వున్నాయి. ప్రస్తుత ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు సుదీర్ఘ కాలం జైలు శిక్షకు గురయ్యారు. మోడీ ప్రభుత్వ లెక్కల ప్రకారం 2015–2025 మధ్య ప్రతిపక్ష రాజకీయ నాయకులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి) 193 కేసులు నమోదు చేసింది. ఆ వెంటనే మోడీ మీడియా కేసులకు గురయిన నాయకుల వ్యక్తిత్వాన్ని, ఆ పార్టీల విశ్వసనీయతను దెబ్బ తీసే విధంగా టీవీల్లో చర్చలు, పత్రికల్లో విశ్లేషణలు చేశాయి. అయితే వాస్తవం ఏమిటంటే ఈ 193 కేసుల్లో కేవలం 2 కేసులలో మాత్రమే దోషులుగా నిర్ధారితమయ్యారు. అంటే నేరం రుజువైంది కేవలం 1 శాతం మాత్రమే. ఈ కాలంలో ముఖ్యమంత్రులు కేజ్రీవాల్, శిబు సోరెన్ లతో సహా రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు అనేకమంది అరెస్టు అయ్యారు. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక ప్రకారం, 2014 నుండి ఇప్పటి వరకు 12 మంది ప్రతిపక్ష మంత్రులు జైలులో ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది 30 రోజులకు పైగా జైలులో ఉన్నారు. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి 95 శాతం ఇ.డి కేసులు ప్రతిపక్ష నాయకులపైనే నమోదయ్యాయని ఆ పత్రిక నివేదిక తెలిపింది. 2014 నుండి 2022 సెప్టెంబర్ మధ్య, 121 మంది ప్రముఖ నాయకులు ఇ.డి రాడార్ పరిధిలోకి వచ్చారని, వారిలో 115 మంది ప్రతిపక్ష నాయకులు ఉన్నారని ఆ పత్రిక తెలిపింది. 2014లో నరేంద్ర మోడీ తొలిసారిగా ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి అవినీతి కేసుల్లో కేంద్ర సంస్థల దర్యాప్తును ఎదుర్కొంటున్న ప్రతిపక్షానికి చెందిన 25 మంది ప్రముఖ రాజకీయ నాయకులు, బిజెపి లోకి చేరారు. వీరిలో 23 మంది నాయకులు దర్యాప్తు సంస్థల కేసుల నుండి ఉపశమనం పొందారని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక తెలిపింది. ప్రతిపక్ష నాయకులు పార్టీ మారి బిజెపిలో లేదా ఎన్డీఏకు మద్దతు ఇచ్చే ఇతర పార్టీలలో చేరినప్పుడు 'కేసులు' రహస్యంగా మాయమైన సంఘటనలు అనేకం ఉన్నాయి.

కొత్త బిల్లు అమల్లోకి వస్తే ?: పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు అమల్లోకి వస్తే, ముఖ్యమంత్రిని లేదా మంత్రిని నామినేట్ చేసిన అధికార పార్టీతో ఎటువంటి సంప్రదింపులు లేకుండానే మంత్రివర్గం నుండి తొలగించవచ్చు. అంతేకాకుండా, మోపబడిన క్రిమినల్ చర్య నుండి నిర్దోషిగా విడుదలైతే ఆ వ్యక్తి తిరిగి పదవిలోకి వస్తాడని ఎటువంటి హామీ ఇందులో లేదు. ఇంకా, చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) వంటి కొన్ని చట్టాల కింద అరెస్టు చేసిన వారికి 5 సంవత్సరాలకు కూడా బెయిల్ రాని కఠోర వాస్తవాలను చూస్తున్నాము. ప్రస్తుతం జైళ్లలో మగ్గుతున్న వారిలో 90 శాతం మంది విచారణలో వున్న ఖైదీలే. ఈ కొత్త బిల్లు ప్రధాన మంత్రి పదవిని కూడా జవాబుదారీగా చేస్తుంది కదా అని అమాయకంగా బిజెపి నేతలు ప్రచారం చేస్తున్నారు. ఇ.డి, సిబిఐ వంటి దర్యాప్తు సంస్థలపై ప్రధానమంత్రికి పూర్తి అధికారం ఉన్నందున, ఆ సంస్థలు ఎప్పుడైనా ప్రధాన మంత్రిపైన లేదా ఆయన పార్టీకి చెందిన ముఖ్యమంత్రులు, మంత్రుల పైన కేసులు నమోదు చేయగలవని ఆశించగలమా?

ప్రజాస్వామ్యానికి ప్రమాదం: 130వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రజాస్వామ్యానికి తీవ్ర ప్రమాదాన్ని తెస్తుంది. కోర్టులు చేసే నేర నిరూపణలతో సంబంధం లేకుండా నేరారోపణ, అరెస్టులు, జైల్లో వున్న రోజుల ప్రాతిపదికన అనర్హత వేటు వేయడం సహజ న్యాయ సూత్రాలకే విరుద్ధం. వ్యక్తులపై సులభంగా అభియోగాలు మోపడం, అరెస్టు చేయడం, నిర్బంధించడం, బెయిల్ రాకుండా అడ్డుకోవడం జరుగుతున్న నేటి పరిస్థితుల్లో ఈ బిల్లు ఖచ్చితంగా రాజకీయ ప్రత్యర్థులను, ఆయా పార్టీలను తుడిచిపెట్టడానికి ఒక ఆయుధంగా మారుతుంది. పార్లమెంటరీ, న్యాయపరమైన అధికారాలను ఇది నియంత్రిస్తుంది. కేంద్రానికి అపరిమిత అధికారాలను కట్టబెడుతుంది. నేరారోపణకు గురైన వ్యక్తి హక్కులను నేరం రుజువు కాకముందే కాలరాస్తుంది. అధికారాల విభజనను ఇది అతిక్రమిస్తుంది. ఇప్పటికే కొనసాగుతున్న రాజకీయ దుర్వినియోగాన్ని చట్టబద్ధం చేస్తుంది. బీహార్‌లో లక్షల ఓట్లు తొలగించిన సర్ విధానాన్ని దేశమంతా అమలు చేయ ప్రయత్నం, పౌరసత్వ సమస్య, రాజ్యాంగ సంస్థల దుర్వినియోగం, 130వ రాజ్యాంగ సవరణ కేంద్ర ప్రభుత్వ నయా ఫాసిస్టు విధానాల అమలులో భాగంగా జరుగుతున్నాయి. ఇండియా వేదిక పక్షాన పోటీ చేస్తున్న ఉపరాష్ట్రపతి అభ్యర్థిపై జరుగుతున్న వ్యక్తిగత దాడి కూడా ఇందులో భాగమే. ప్రాంతీయ పార్టీలకు అత్యంత ప్రమాదకరమైన బిల్లును మన రాష్ట్రంలోని టిడిపి, వైసిపి పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాలి. ఆ పార్టీల ముఖ్య నాయకులపై వున్న కేసులను ఆధారం చేసుకుని ఇప్పటికే రాష్ట్ర అభివృద్ధితో, రాష్ట్ర రాజకీయాలతో కేంద్రం ఆడుకుంటున్నది. ప్రస్తుత బిల్లు చట్టం అయితే తమ పరిస్థితి ఏమిటో ఆయా పార్టీల నేతలు, వారి అనుయాయులు ఆలోచించాలి. ప్రజాస్వా మ్యానికి, ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకమైన ఈ బిల్లుకు వ్యతిరేకంగా ప్రజాతంత్ర వాదులతో కలిసి ఉద్యమించాలి.

## తేలిన వంతెన.. సురక్షిత ప్రాంతానికి విద్యార్థినుల తరలింపు



**నిజాంసాగర్ , తెలంగాణ దిశ :** గత వారం రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షానికి నిజాంసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి నెలకొంది. దీంతో ప్రాజెక్టు 27వరద గేట్లను ఎత్తి నీటిని మంజీరా నదిలోకి విడుదల చేశారు నీటి పారుదల శాఖ అధికారులు. ఇదిలా ఉండగా ప్రాజెక్టు 12 వరద గేట్ల నుండి 10 గేట్లు ఎత్తి సుమారుగా 65 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడంతో నిజాంసాగర్ సమీపంలో గల చిన్న పుల్ వంతెన పూర్తిగా మునిగిపోయింది. దీంతో వంతెనకు అటు వైపుగా ఉన్న జవహర్ నవోదయ కేంద్రీయ విద్యాలయం, అచ్చంపేట్ ఆదర్శ పాఠశాలలకు రాకపోకలు నిలిచిపోయాయి. అంతేకాకుండా 16 వరద గేట్ల నుండి నీటి విడుదల సైతం కొనసాగడంతో ఈ విద్యాలయాలు జల దిగ్బంధానికి గురవ్వడంతో విద్యార్థులు గత మూడు రోజులుగా బిక్కు బిక్కు మంటూ గడిపారు. ఉదయం వరద పోటు తగ్గడంతో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు దృష్టికి తీసుకెళ్ళడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి విద్యార్థులను క్షేమంగా ఇంటికి చేర్చాలని అధికారులను ఆదేశించారు. దీంతో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి నిజాంసాగర్ చేరుకొని ఆదర్శ పాఠశాల 90 మంది విద్యార్థినులను కస్తురిబా గాంధీ బాలికల పాఠశాల వసతి గృహానికి ప్రైవేటు బస్సు ఏర్పాటు చేసి తరలించారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి విద్యార్థినుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కస్తురిబా గాంధీ విద్యాలయం నుండి విద్యార్థినులను తల్లి దండ్రులు విద్యార్థినులను ఇంటికి తీసుకెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్, తహసిల్దార్ బిక్షపతి, ఎంపిడిఓ గంగాధర్, ప్రిన్సిపాల్ కార్తిక సంధ్య, మహమ్మద్ నగర్ ఎంఈఓ అమర్ సింగ్, ఎస్ఐ శివకుమార్, నాయకులు అనీస్ పటేల్, బంజారా సేవ సంఘం జనరల్ సెక్రటరీ విస్లావత్ గోపి నాయక్, బాన్సువాడ ఆర్డీవో కార్యాలయ టెక్నికల్ మేనేజర్ జగన్ గౌడ్, అజారుద్దీన్, అబ్దుల్ జమిల్, అయిటి రాజు, రాము రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## వరదలతో నీట మునిగిన మూడెకరాల వరి పంట

రాష్ట్రవ్యాప్తంగా గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కుండపోత వర్షాలకు చెరువులు, కుంటలు, వాగులు నిండిపోయి పొంగిపొర్లుతుండట ంతో జనజీవనం ఎక్కడికక్కడ స్తంభించిపోయి రాకపోకలు నిలిచిపోయాయి. ఇక భారీ వర్షాలకు మెదక్ జిల్లాలోని నర్సాపూర్ పట్టణంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటలు పూర్తిగా నిండి అలుగులు దుంకుతున్నాయి. నీట మునిగిన మూడు ఎకరాల వరి పంట..: భారీ వర్షాలకు నర్సాపూర్ మండలపరిధిలోని లింగాపూర్ శివారులోని 79, 80, 81, 82 సర్వే నెంబర్లలో గల వరి పంట పూర్తిగా నీట మునిగింది. గొల్లపల్లి గ్రామ సమీపంలోని నాగల చెరువుపై భాగంలో ఈ పొలం ఉ ండడంతో చెరువులోకి వచ్చిన విపరీతమైన వరదతో పై భాగంలోని పంట పూర్తిగా నీట మునిగింది. పంట నీట మునగడంతో భారీగా నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, అధికారులు ఆర్థిక సహాయం అందజేసి తమను ఆదుకోవాలని రైతులు కోరారు. వాతావరణ శాఖ హెచ్చరికలు..: కాగా జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించిన వాతావరణ శాఖ ఈ రెండు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిందని తెలిసిందే. అదేవిధంగా హన్మకొండ, కామారెడ్డి, కరీంనగర్, మేడ్చల్ మల్కాజి గిరి, మెదక్, నిర్మల్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జనగాం, ఖమ్మం, కుమ్రంభీం ఆసిఫాబాద్, మహబూబ్‌బాద్,ములుగు, నల్గొండ, రంగారెడ్డి,సూర్యాపేట, వికారా బాద్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# సినిమా..

## అందుకే టాలీవుడ్‌లో నటించడంలేదు...





'ఆనంద్' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమై, తొలి సినిమాతోనే అందరి మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు నటి కమలినీ ముఖర్జీ. ఆ తర్వాత 'గోదావరి', 'గమ్యం' వంటి చిత్రాలతో నటిగా మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే, దాదాపు దశాబ్ద కాలంగా ఆమె తెలుగు సినిమాల్లో కనిపించకపోవడంతో అభిమానులు నిరాశ చెందారు. ఇన్నేళ్లు టాలీవుడ్‌కు దూరం కావడానికి గల అసలు కారణాన్ని ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఒక తెలుగు సినిమాలో తాను పోషించిన పాత్రను తెరపై చిత్రీకరించిన విధానం తనకు తీవ్ర నిరాశను కలిగించిందని కమలినీ తెలిపారు. ఆ పాత్రను తాను ఊహించుకున్న దానికి, తెరపై చూపించిన దానికి మధ్య చాలా తేడా ఉందని, ఆ అసంతృప్తితోనే తెలుగు సినిమాల్లో నటించడం మానేశానని ఆమె స్పష్టం చేశారు. ఆ ఒక్క సంఘటన తనను బాగా బాధపెట్టిందని, అందుకే టాలీవుడ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నానని చెప్పారు. ఈ సందర్భంగా తాను కలిసి పనిచేసిన హీరోల గురించి ప్రస్తావించారు. "నాగార్జున ఇప్పటికీ ఎంతో హ్యాండ్సమ్ గా ఉంటారు. సెట్స్‌లో సహ నటులతో చాలా సరదాగా ఉంటారు. ఇక శర్వానంద్ విషయానికొస్తే, ఆయన చాలా సహజంగా నటిస్తారు. పని పట్ల ఆయనకున్న అంకితభావం గొప్పది. తానొక స్టార్ అని నిరూపించుకోవాల్సిన అవసరం ఆయనకు లేదు" అని కమలినీ పేర్కొన్నారు. కాగా, రామ్ చరణ్ హీరోగా 2014లో వచ్చిన 'గోవిందుడు అందరివాడేలే' చిత్రంలో కమలినీ చివరిసారిగా తెలుగు తెరపై కనిపించారు. ఆ తర్వాత తమిళంలో 'ఇరైవి', మలయాళంలో మోహన్‌లాల్‌తో కలిసి 'పులిమురుగన్' వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించారు.

## ఎల్లమ్మ కథానాయకుడిగా కార్తీ?




'బలగం' సినిమాతో పదికాలాలు గుర్తిండిపోయే గొప్ప విజయాన్ని అందుకున్నారు నటుడు, దర్శకుడు వేణు యెల్దండి. తన నెక్స్ట్ సిని మాగా ఆయన 'ఎల్లమ్మ'ని ప్రకటించడంతో షూటింగ్ ప్రారంభించక ముందే సినిమా చర్చనీయాంశమైంది. ఇందులో హీరోగా నితిన్ నటించనున్నట్టు ఎనాడో ప్రకటించారు. అయితే.. ప్రస్తుతం లెక్కలు మారినట్టు తెలుస్తున్నది. ఈ సినిమా బడ్జెట్ 70కోట్లకు తేలడంతో మార్కెట్‌నుదృష్టిలో పెట్టుకొని పాన్‌ఇండియా స్టార్‌తో వెళ్లాలని నిర్మాత దిల్ రాజు భావిస్తున్నారట. ఇందులో భాగంగా తమిళ, తెలుగు భాషల్లో క్రేజ్ ఉన్నహీరో కార్తీనిసంప్రదించేందుకు సన్నాహాలు జరుగు తున్నట్టు సమాచారం. ఇందులో కథానాయిక 'ఎల్లమ్మ' పాత్రకు సాయిపల్లవి, కీర్తిసురేశ్ ఇద్దరిలో ఒకర్ని ఖరారు చేసే అవకాశం ఉంది. ఈ సినిమాకు చెందిన అధికారిక ప్రకటన త్వరలో రానుంది.

## మహేష్ బాబు మరీ ఇంత సెన్సిటివ్‌నా..?



దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి మరియు సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 29 పై గ్లోబల్‌గా ఆసక్తి నెలకొంది. 'ఆర్ఆర్ఆర్'తో ఆస్కార్ దాకా వెళ్లిన రాజమౌళి, ఈసారి దానిని మించి సినిమా తెరకెక్కిస్తున్నాడు. అడవుల నేపథ్యంలో ఒక ఫారెస్ట్ యాక్షన్ అడ్వెంచర్‌గా రూపొందుతున్న ఈ సినిమా ప్రస్తుతం సౌతాఫ్రికా అడవుల్లో షూటింగ్ జరుపుకుంటోంది. ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మాత కేఎల్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ షెడ్యూల్ పూర్తయ్యాక, యూనిట్ హైదరాబాద్‌కు తిరిగి రానుంది. ఈ చిత్రానికి సంబంధించి అధికారిక అప్డేట్స్ ఇంకా రాకపోయినప్పటికీ, ఫ్యాన్స్ ఎక్స్‌పెక్టేషన్స్ రోజు రోజుకి పెరుగుతూ పోతున్నాయి. మహేశ్‌బాబు పుట్టినరోజు (ఆగస్ట్ 9)ను టార్గెట్ చేస్తూ, రాజమౌళి ఓ భారీ సర్‌ప్రైజ్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో హ్యాష్‌ట్యాగ్‌తో ఓ ఫోటో విడుదల చేసి, నవంబర్‌లో ప్రీ-లుక్ రిలీజ్ చేసే యోచనలో ఉన్నారు. ఇదిలా ఉంటే, తాజాగా వచ్చిన వార్తల ప్రకారం ఈ సినిమాకు సంబంధించిన విషయం చర్చనీయాంశంగా మారింది. సౌతాఫ్రికా షెడ్యూల్‌కు ముందు, మేకర్స్ హైదరాబాద్ రామోజీ ఫిల్మ్‌సిటీలో ఒక చెరువు సమీపంలో భారీ ఓపెన్ సెటప్‌ను వేయించారు. కానీ అక్కడికి మహేశ్‌బాబు వచ్చిన తర్వాత కేవలం అరగంట ఉండగానే, "ఇక్కడ చాలా వేడిగా ఉంది, నేను షూటింగ్ చేయలేను" అని వెళ్లిపోయారని టాక్. దాంతో ఆ సెట్ వృథా అయి, నిర్మాతలకు రూ.2 కోట్ల వరకు నష్టం వచ్చినట్టు సమాచారం. మహేశ్‌బాబు చాలా సెన్సిటివ్ నేచర్ కలిగిన వ్యక్తి. కాస్త ఎక్కువ కారం తిన్నా, ఎండలో కొంతసేపు ఉన్నా తట్టుకోలేరట. గతంలో శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో వచ్చిన బ్రహ్మోత్సవం మూవీ సమయంలోనూ ఇలానే ఓ ఔట్‌డోర్ సెట్లో షూటింగ్ ఆయన తిరస్కరించగా, ఆ లొకేషన్‌ను ఇన్‌డోర్ సెటుగా మార్చి షూట్ చేశారు. ఇప్పుడు అదే తరహా పరిస్థితి %యావీదీ%29 విషయంలోనూ ఎదురైనట్లు తెలుస్తోంది. ఇక ప్రస్తుతం మహేశ్‌బాబు, ప్రియాంక చోప్రా మరియు ఇతర కీలక పాత్రధారులపై సౌతాఫ్రికాలో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఇదే ప్రధాన షెడ్యూల్ అని భావిస్తున్నారు. ఈ మూవీ విజువల్ గ్రాండియర్ గా ప్రేక్షకులకి థ్రిల్ అందిస్తుంది....

## బ్లాక్ అవుట్ ఫిట్‌లో చిట్టి..



జాతిరత్నాలు సినిమాలో చిట్టి పాత్రలో నటించి, తన అమాయకత్వం తో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఫరియా అబ్దుల్లా. ముఖ్యంగా తన నటనతో మె ప్పించడమే కాకుండా తన హైట్ తో అందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రభాస్, మహేష్ బాబు లాంటి దిగ్గజ హీరోలు కూడా ఈమె హైట్ చూసి ఆశ్చర్యపోయారు అనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా మంచి కటౌట్ ఉన్నప్పటికీ హైట్ కారణంగా ఈమె అవకాశాలు కోల్పోతోందనే వార్తలు ఎప్పటికప్పుడు వినిపిస్తూనే ఉన్నాయి. అటు కొరియోగ్రాఫర్ గా కూడా పేరు సొంతం చేసుకున్న ఫరియా అబ్దుల్లా.. హీరోయిన్ గా కంటే అల్లు అర్జున్, రామ్ చరణ్ వంటి హీరోల సినిమాలకు కొరియోగ్రఫీ అందించడంలోనే తనకు అసలైన ఆనందం అంటూ ఇటీవల ఒక షో వేదికగా తెలిపింది. ప్రస్తుతం సినిమాలలో అవకా శాలు లేక డాన్స్ షోలకి జడ్జిగా వ్యవహ రిస్తున్న ఈమె.. కెరియర్ ముందుకు సాగాలి అంటే అవకాశాలు రావాలని గ్రహించిందో ఏమో తెలియదు కానీ అందులో భాగంగానే ఇన్‌స్టాగ్రామ్ వేదికదా తెగ సందడి చేస్తూ ఫాలోవర్స్ ను పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. తాజాగా బ్లాక్ అవుట్ ఫిట్ లో దర్శనమిచ్చిన ఈమె అక్కడ అందాల ఆరబోత చేస్తూ యువతను ఉక్కిరిబిక్కిరిచేసింది. ఎద అందాలతో పాటు థైస్ అందాలను ఎలివేట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు ఫాలోవర్స్ కు చెమటలు పట్టిస్తోంది.ముఖ్యంగా ఈమె ఫోటోలు చూసిన నెటిజన్స్ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తు న్నారు. చిట్టి రోజు రోజుకూ మరింత హాట్ గా తయా రవుతోందని ఒక నెటిజన్ కామెంట్ చేస్తే.. మరొక నెటిజన్ ఈ అందాన్ని తట్టుకోవడం కష్టమే అంటూ కామెంట్ చేశారు. ఇంకొక నెటిజన్ భిన్నంగా స్పందిస్తూ.. నేరుగా హాలీవుడ్ కి వెళ్లి అక్కడ సినిమాలు ట్రై చేయండి. దారితప్పి సౌత్ సినిమాల లోకి వచ్చారు అంటూ కామెంట్ చేశారు.. ఇలా ఎవరికి వారు తమ అ భిప్రాయాలను పంచుకోవడం విశేషం. ఫరి యా అబ్దుల్లా అలియాస్ చిట్టి విషయానికి వస్తే.. 1997 జూన్ 21న హైదరాబాదులోని బం జారాహిల్స్ లో జన్మించింది. ఈమె తండ్రి పేరు సంజయ్ సుల్తానా, తల్లి పేరు కౌసర్ సుల్తానా.. హైద రాబాదులోని మెరిడియాన్ అండ్ భవన్స్ లో పదవ తరగతి వరకు చదువుకున్న ఈమె.. ఆ తర్వాత లయోలా కాలేజీలో మాస్ కమ్యూనికేషన్ పూర్తి చేసింది.

## తను పక్కన లేకుంటే నిద్ర పట్టేదికాదు...



'ఓ దశ వరకూ తల్లిదండ్రుల సహకారం ప్రతి ఒక్కరికీ అవసరమే. ఈ విషయంలో ఎవరూ మినహాయింపు కాదు..' అంటున్నారు అందాల భా మ శ్రీలీల. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన తల్లితో తనకున్న అనుబంధాన్ని వివరించారామె. అలాగే కెరీర్ పట్ల తాను తీసుకున్న కొత్త నిర్ణయాన్ని కూడా తెలియజేశారు.'చాలా చిన్న వయసులో నటిని అయ్యాను.ఆ టైమ్‌లోసినిమా ప్రపంచం ఎలాఉంటుందోనాకు తెలీదు. అందుకే నాతో పాటు అమ్మ కూడా లొకేషన్‌కి వచ్చేది. అలాగే నా కథలు కూడా అమ్మే వినేది. నాసినిమాలను కూడా అమ్మే నిర్ణయించేది. ఈ కారణంగా ఆమె కెరీర్ చాలా నష్టపోయింది. ప్రస్తుతం నేను ఈ స్థాయిలో ఉన్నానంటే కారణం మా అమ్మ. కొన్ని నెలల క్రితం వరకూ కూడా అమ్మ పక్కన లేకుండా నిద్ర పోయేదాన్ని కాదు. ఇప్పుడిప్పుడే సోలో లైఫ్ అలవాటు చేసుకుంటున్నా. అది కూడా అమ్మ నిర్ణయమే. ఎప్పుడూ ఒకరిపై ఆధారపడ కూడదు అనేది అమ్మ ఫిలాసఫీ. నిజానికి ఇకపై నిర్ణయం నాదే అయినా.. ఫైనల్ డెసిషన్ మాత్రం అమ్మదే. వృత్తిపరంగా, వ్యక్తిగతంగా నా ప్రయాణాన్ని నేను చక్కబెట్టుకోవాలనేది అమ్మ ఆకాంక్ష. ఓ విధంగా మా అమ్మ నా బాధ్యతను పెంచింది.'అంటూ శ్రీలీల చెప్పుకొచ్చారు. రవితేజతో ఆమె నటించిన 'మాస్ జాతర' చిత్రం త్వరలో విడుదల కానుంది. అలాగే పవన్‌కల్యాణ్ 'ఉస్తాద్ గబ్బర్‌సింగ్'లోనూ శ్రీలీలే కథానాయిక. హిందీలో కూడా ఓ సిని మా చేస్తూ బిజీగా ఉన్నాది ఈ తెలుగందం.



Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215